11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 39 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ ఆదివారం 21 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 39 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD SUN 21 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla, Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు

- కర్ణాటక ముఖ్యమంత్రి పదవిపై మళ్లీ రాజుకున్న వివాదం
- ఈ విషయం అధిష్ఠానం చేతుల్లో ఉందన్న డీకే శివకుమార్
- అధికారిక పనుల నిమిత్తం మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్న డీకేశ్



హైదరాబాద్ పెన్ పవర్:కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవికి సంబంధిం చిన నాయకత్వ పోరు మరోసారి బహిర్గతమైంది. సరైన

వివరాలు 2లో..

## ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు... దీనిని ఆ దేశాలు గుర్తించాలి

- శక్తిమంత దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దవద్దన్న జైశంకర్
- ప్రపంచీకరణ, మన ఆలోచన, పని విధానాల్లో ఎన్నో మార్పులు తీసుకు వచ్చిందన్న కేంద్రమంత్రి
- పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ప్రసంగం




వివరాలు 2లో..



## ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..

నేడు తెలంగాణ భవన్ కు బీఆర్ఎస్ అధినేత!

- సాగునీటి హక్కుల కోసం కేసీఆర్ సమరశంఖం
- నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్ష, కార్యవర్గ సంయుక్త భేటీ
- పార్టీ సంస్థాగత బలోపేతంపైనా సమావేశంలో చర్చ

హైదరాబాద్ పెన్ పవర్:ఎన్నికల్లో ఓటమి తర్వాత ఫాంహౌస్‌కే పరిమితమైన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తున్నారు. చాలా రోజుల విరామం తర్వాత ఆయన నేడు (ఆదివారం) తెలంగాణ భవన్‌కు రానున్నారు. రాష్ట్ర సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరగనుంది. ఈ భేటీలో ప్రధానంగా తెలంగాణ సాగునీటి హక్కుల పరిరక్షణ

వివరాలు 2లో..



## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

- తాడేపల్లిలో వైరల్ అవుతున్న కటౌట్!
- నేడు వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు
- సమరశంఖం పూరిస్తున్న జగన్‌తో పాటు కేసీఆర్, కేటీఆర్ చిత్రాలు

హైదరాబాద్ పెన్ పవర్:అధికారం పోయినప్పటికీ చెక్కుచెదరని స్నేహంవైసీపీ అధినేత జగన్ నేడు పుట్టినరో జును జరుపుకోబోతున్నారు. ఈ సందర్భం గా ఆయన నివాసం

వివరాలు 2లో..

# రెబల్స్‌పై సీఎం సీరియస్

### పలుచోట్ల బీఆర్ఎస్ గెలుపునకు వాళ్లే కారణం

### డీసీసీలు, నియోజకవర్గ ఇన్ చార్జ్‌ల మధ్య సమన్వయలోపమేనన్న రేవంత్

- పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్.. 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అసహనం
- రెబల్స్‌తో సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడంపై అసహనం
- ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలన్న అధిష్ఠానం



హైదరాబాద్ పెన్ పవర్:పంచాయతీ ఎన్నికల్లో సరిగ్గా పని చేయలేదంటూ 16 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు.ఈ సందర్భంగా, పలు ప్రాంతాల్లో రెబల్స్‌ను సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లపై రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారని సీఎం అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12,733 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 7,000కు పైగా స్థానాల్లో గెలవగా, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 3,502కు పైగా స్థానాల్లో, బీజేపీ 688 స్థానాల్లో విజయం సాధించా రు. తమకు పట్టున్న కొన్ని స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది.



## ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్

సోనియా గాంధీ తీవ్ర విమర్శలు

- గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్నారన్న సోనియా
- మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆరోపణ
- ఈ నల్ల చట్టంపై పోరాటానికి సిద్ధమన్న సోనియా

వివరాలు 2లో..

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు.. రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది



- కేసీఆర్ బహిరంగ సమావేశాలపై నేడు నిర్ణయిస్తామని వెల్లడి
- రేవంత్ రెడ్డిని మాత్రం తాను ఫుట్‌బాల్ ఆడుకుంటానని వ్యాఖ్య
- తాను ఫెయిల్యూర్ లీడర్‌ను కాదన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో 7 ఉప ఎన్నికల్లో ఓడిపోయారని వ్యాఖ్య

వివరాలు 2లో..

## బీజేపీలో చేరిన సినీ నటి ఆమని...

- ప్రజా సేవకు అంకితమవుతానని వ్యాఖ్య
- తెలంగాణ బీజేపీలో చేరిన సీనియర్ నటి ఆమని
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- మోదీ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానన్న ఆమని

వివరాలు 2లో..



## త్వరలో బడ్జెట్.. ప్రతిపాదనలు పంపించాలని కోరిన తెలంగాణ ఆర్థిక శాఖ



- 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ రూపకల్పనకు శ్రీకారం
- అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరిన ఆర్థిక శాఖ
- ఫిబ్రవరి లేదా మార్చి నెలలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ కసరత్తు ప్రారంభమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనకు తెలంగాణ ఆర్థిక శాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరింది. జనవరి 3వ తేదీలోపు ప్రతిపాదనలు పంపించాలని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన ప్రతిపాదనలు కూడా పంపాలని కోరింది

వివరాలు 2లో..

## సజ్జనార్ సంచలన నిర్ణయం... టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాకిచ్చిన సీపీ

- ఒకేసారి 80 మంది సిబ్బందిని బదిలీ చేసిన హైదరాబాద్ సీపీ
- కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంకు అధికారుల అటాచ్
- కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో పాతుకుపోయిన అధికారులు



వివరాలు 2లో..

## బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ.. మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు

- బెంగాల్ ప్రభుత్వం చొరబాటుదారులను కాపాడుతోందని ఆరోపణ
- అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని విమర్శ
- మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:పశ్చిమ బెంగాల్‌లోని నాడియా లో జరిగిన ర్యాలీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేక పోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# తెలుగుకు 'వేదం' ఎనలేని సేవ

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్రవ్మాయమున క్రొత్త యుగమును సూచిక అయింది.వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయనచూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపినా మార్గములు అనేకాలు.నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం.సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు , నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి...వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్ధవంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతంలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించేవారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు.1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్తమాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త వ్యాఖ్య శతాధిక వసంతాల ను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద - సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము-నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర - ప్రథమ సంపుటం, చరిత్ర రచన - ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరుల అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము - చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణియము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనముతానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వతంత్ర స్వతంత్ర', 'మహామహోపాధ్యాయ', 'విద్యాదానవ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు.1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

# ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..

- మొదటి పేజి తరువాయి

కోసం చేపట్టాల్సిన ప్రజా ఉద్యమంపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 45 టీఎంసీలకే అంగీకరించి తెలంగాణకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు ఈ విషయంపై మౌనంగా ఉన్నారని కేసీఆర్ ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది.మరోవైపు, పార్టీ ప్రక్షాళన, సంస్థాగత బలోపేతంపైనా కేసీఆర్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. చాలాకాలం తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు వస్తుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు..
# రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ నేడు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు.అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సొంత పార్లమెంటు స్థానాన్ని కూడా గెలిపించలేకపోయారని విమర్శించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు అని ఆయన అన్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లల్లో జరుగుతున్నాయో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు.ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లును రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ అని ఆయన ఆరోపించారు. సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుంది రేవంత్ రెడ్డేనని అన్నారు. తాను ముఖ్యమంత్రి ఇంట్లోని మహిళలు, పిల్లలు, మనవడి గురించి మాట్లాడనని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వలె తాను కుటుంబ సభ్యుల గురించి మాట్లాడి చిల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# బీజేపీలో చేరిన సినీ నటి ఆమని...

తెలంగాణ బీజేపీలో సినీ గ్లామర్ మళ్లీ తెరపైకి వచ్చింది. అలనాటి ప్రముఖ హీరోయిన్ ఆమని ఈరోజు కాషాయ కండువా కప్పుకున్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నటి ఆమని మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న మంచి పనులకు ఆకర్షితురాలై బీజేపీలో చేరినట్లు తెలిపారు. "భారతీయులం అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది. మోదీ గారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరాను. ఆయన సనాతన ధర్మం కోసం ఎంతో పాటుపడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పోరాటాలపై నెమ్మదిగా స్పందిస్తున్న బీజేపీ, ఇప్పుడు అనూహ్యంగా సినీ తారలను చేర్చుకోవడంపై దృష్టి పెట్టడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా విజయశాంతి, జయసుధ, జీవితా రాజశేఖర్ వంటి వారిని పార్టీలోకి ఆహ్వానించింది. కొందరు అగ్ర హీరోలతో బీజేపీ జాతీయ నేతలు భేటీ కావడం, దర్శకుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.అయితే, వీరిలో విజయశాంతి తిరిగి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు మళ్లీ సినీ ప్రముఖులను చేర్చుకోవడం వెనుక బీజేపీ వ్యూహం ఏమిటనే దానిపై చర్చ జరుగుతోంది. ఆమని బాటలోనే మరికొందరు నటీనటులు బీజేపీలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు...
# దీనిని ఆ దేశాలు గుర్తించాలి

అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని, ఈ విషయాన్ని శక్తిమంతమైన దేశాలు గుర్తించాలని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలోని పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు.ప్రపంచీకరణ మన ఆలోచన విధానంలో, పని విధానంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. అధికారం అనే పదానికి ఎన్నో అర్థాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయని అన్నారు. ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రపంచాధిపత్యం కలిగిన దేశాలు గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంటుందని వ్యాఖ్యానించారు. భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకెళ్లాల్సిన అవశ్యకతను ఆయన గుర్తు చేశారు.

## బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ..
# మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు

- మొదటి పేజి తరువాయి

వ్యతిరేకిస్తోందని అన్నారు.మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమతా బెనర్జీ పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)పై కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బుల్డోజర్ నడుపుతోందని ఆమె శనివారం ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో వీబీ-జీ రామ్ జీ బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు.అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు."20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## సజ్జనార్ సంచలన నిర్ణయం... టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాకిచ్చిన సీపీ

హైదరాబాద్ నగర సీపీ వీ.సీ. సజ్జనార్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాక్ ఇచ్చారు. ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసులపై అవినీతీ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఒక్కసారిగా 80 మంది సిబ్బందిని బదిలీ చేశారు. కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంక్ అధికారులను అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టాస్క్‌ఫోర్స్ ప్రక్షాళన కోసమే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.గత కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో అధికారులు బదిలీలు లేకుండా ఉన్నారు. ఇటీవలి కాలంలో టాస్క్‌ఫోర్స్ అధికారులపై అవినీతి ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఒక నిందితుడిని తప్పించేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో సీపీ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

## త్వరలో బడ్జెట్.. ప్రతిపాదనలు పంపించాలని కోరిన తెలంగాణ ఆర్థిక శాఖ

- మొదటి పేజి తరువాయి

.అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు అందిన తర్వాత, శాఖల వారీగా మంత్రులు, కార్యదర్శులతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్షలు జరిపి బడ్జెట్ కేటాయింపుల అంచనాలపై చర్చిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

ప్రస్తుత ఏడాది పన్నుల ద్వారా రూ.1.75 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు లక్ష కోట్ల రూపాయలు వచ్చినట్లు అంచనాలు ఉన్నాయి. మార్చి నాటికి పన్నుల వసూళ్లు బాగా పుంజుకుంటాయని భావిస్తున్నారు.

## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

- మొదటి పేజి తరువాయి

ఉండే తాడేపల్లిలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ఓ కటౌట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ కటౌట్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ కనిపించడమే దీనికి కారణం.జగన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో జగన్ సమరశంఖం పూరిస్తుండగా, ఆయన వెనుక కేసీఆర్, కేటీఆర్ చిరునవ్వులు చిందిస్తున్నట్లుగా ఉంది. ఈ అనూహ్యమైన కాంబినేషన్ చూసిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.2019లో జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కేసీఆర్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. చంద్రబాబు వీరికి ఉమ్మడి రాజకీయ ప్రత్యర్థి కావడంతో ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరికొకరు సహకరించుకున్నారు. జగన్ ప్రమాణ స్వీకారానికి కేసీఆర్ హాజరుకావడం, ఇటీవలే కేసీఆర్‌కు హిప్ సర్జరీ జరిగినప్పుడు జగన్ స్వయంగా హైదరాబాద్ వెళ్లి పరామర్శించడం వారి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది.

## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు

- మొదటి పేజి తరువాయి

సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, తనను ఢిల్లీకి పిలుస్తామని పార్టీ అధిష్ఠానం తెలిపిందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారం వెల్లడించారు. ఈ పరిణామంతో సీఎం మార్పుపై జరుగుతున్న చర్చకు మరింత బలం చేకూరినట్లయింది.బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల తర్వాత అధిష్ఠానంతో సమావేశం ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు శివకుమార్ స్పందించారు. "ఎప్పుడు ఢిల్లీ వెళ్లాలో మా ఇద్దరికీ హైకమాండ్ ఫోన్‌లో తెలియజేసింది. పిలుపు వచ్చినప్పుడు మేమిద్దరం కలిసి వెళతాం. ఆ విషయాన్ని మీడియాకు చెప్పకుండా దొంగచాటుగా వెళ్లాల్సిన అవసరం లేదు" అని ఆయన అన్నారు.అయితే, మంగళవారం తాను అధికారిక పనుల మీద ఢిల్లీ వెళుతున్నానని శివకుమార్ తెలిపారు. నదుల అనుసంధానంపై కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటానని చెప్పారు. ఈ సందర్భంగా మహదాయి, కృష్ణా జలాలు, మేకెదాటు, అప్పర్ భద్ర ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళతానని, అవసరమైతే ప్రధానిని కూడా కలుస్తానని వివరిం చారు.ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని, అధికార పంపకాల ఒప్పందం ఏదీ లేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో డీకే శివకుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, "ముఖ్యమంత్రి, నేను, హైకమాండ్ ఒక ఒప్పందా నికి కట్టుబడి ఉన్నాం" అని శివకుమార్ స్పష్టం చేశారు. దీంతో కర్ణాటక సీఎం కుర్చీ వివాదం ఇప్పుడు అధిష్ఠానం చేతుల్లోకి వెళ్లినట్లయింది.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో ఫ్లెక్సీ వివాదం.. బీఆర్ఎస్ వినూత్న నిరసన



**స్టేషన్ ఘన్‌పూర్: పెన్ పవర్:**జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ రాజకీయంగా ఉద్రిక్తతకు దారితీసింది. స్టేషన్ ఘన్‌పూర్‌లో తిరుమలనాథ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేయుచున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం అంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఫ్లెక్సీ ఏర్పాటుచేసి వినూత్నంగా నిరసన తెలిపారు. కడియం, మాజీ ఎమ్మెల్యే రాజయ్య, బీఆర్ఎస్ శ్రేణుల ఫొటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది,

- మిగతా 4లో...




# పావని కన్‌స్ట్రక్షన్‌పై మమకారం..! ప్రభుత్వ భూమికి శఠగోపం..!


## తప్పుడు ఏడి సర్వే రిపోర్ట్‌తో 23 అంతస్తుల అక్రమ నిర్మాణం..?



బాచుపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ టీమ్.

- బాచుపల్లి మండలం, నిజాంపేట్ సర్వే నెం. 331 పేరిట భారీ నిర్మాణం..
- 2022లో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నుంచి మాన్యువల్ పర్మిషన్.
- అనుమతుల పరిధి దాటి సర్వే నెం. 334లో 2700 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- పేదల ఇళ్ళను కూల్చేసి- ఫెన్సింగ్‌లు పెడుతున్న అధికారులకు..
- పావని కన్‌స్ట్రక్షన్‌లో నాలా, బండ్లబాటల కబ్జాలు కనిపించకపోవడం విశేషం..
- రంగారెడ్డి జిల్లా ఏడి సర్వేయర్ శ్రీనివాస్ ఇచ్చిన తప్పుడు సర్వే రిపోర్ట్ కీలకం..!
- తప్పుడు రిపోర్ట్ ఆధారంగా నిర్మాణానికి మళ్లీ లైన్ క్లియర్ చేసిన హెచ్ఎండిఏ..
- ఇదే ఏడి సర్వేయర్ గాజులరామారం 329 ప్రభుత్వ భూమికి తప్పుడు సర్వే నివేదిక..
- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 329 ప్రభుత్వ భూమికి ఎమ్మార్వో నాలా కన్వర్షన్..
- పావని కన్‌స్ట్రక్షన్ 15 అంతస్తులు పూర్తయినా నిర్మాణంపై చర్యలు శూన్యం..
- అక్రమాలను సక్రమం చేసే దిశగా కలెక్టర్ కార్యాలయం వేదికైందని ఆరోపణలు..!


- ప్రభుత్వ భూమి, నాలా, బండ్లబాట కబ్జాపై చర్యలు తీసుకోని యంత్రాంగం..!
- బహదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద నాలా కబ్జాలోనూ తప్పుడు సర్వేలే..
- ప్రైమార్క్-లోనూ బండ్లబాట ఉన్నట్లు సమాచారం..స్పష్టమైన ఆధారాలు లభ్యం..?
- చెరువులు, నాలాలు, బండ్లబాట, ప్రభుత్వ భూముల కబ్జాలకు అధికారులదే కీలకపాత్ర..




ఆక్రమణకు గురైనట్లు ఆధారాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 20:** మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు, భూదాన్ భూముల కబ్జాలను అరికట్టడానికి, నూతన తహశీల్దార్‌లు రంగంలోకి దిగారని గొప్పలు చెబుతున్న అధికారులు, ఆచరణలో విఫలమవుతుంది.. హాస్యాస్పదం ఏమిటంటే అధికార యంత్రాంగమే కబ్జాలకు సహకరించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని స్పష్టమవుతుంది.. మరోవైపు సామజికవర్గం ప్రాతిపదికన కబ్జాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు, కొందరు తప్పుడు అధికారుల విధులు తేటతెల్లం చేస్తుంది.. అందుకు బహదూర్‌పల్లి 227, గాగిల్లాపూర్ భూధాన్ భూమి, దొమ్మర పోచంపల్లి 120, 156, కబ్జాలు నిదర్శనం కాగా.. బాచుపల్లి మండలం నిజాంపేట్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలో "పావని కన్‌స్ట్రక్షన్" ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలతో స్థానికుల ఫిర్యాదు ఇప్పుడు తీవ్ర దుమారం లేపుతోంది.. ప్రభుత్వ భూమి కబ్జాకు బాచుపల్లి రెవెన్యూ అండగా..? తప్పుడు ఎడి సర్వే నివేదిక తోడై.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం పాత్రపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. అక్రమాలను సక్రమం చేసే దిశగా కలెక్టర్ కార్యాలయం వేదికగా నిలిచిందని ఆరోపణలు వస్తున్నాయి.. ప్రభుత్వ భూములు కాపాడాలన్న డిమాండ్లను, నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు లేకపోలేదు..

-4లో



ప్రభుత్వ భూమి ఆక్రమిత పావని కన్‌స్ట్రక్షన్



గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో అక్రమ షెడ్డు.. నివేదికలో ఆర్ఐ కూల్చేసినట్టు..

# రెవెన్యూ వ్యవస్థ..! భూములు కాపాడటానికా..? కట్టబెట్టడానికా..?

## దుండిగల్ రెవెన్యూ అధికారుల బరితెగింపు కబ్జాలకే ప్రాధాన్యత..?

- కబ్జాల సహకారానికి గతంలో ఇద్దరే, ప్రస్తుతం జిపివో లతో కలిపి ఏడుగురి టీమ్..
- వీళ్ళకు తోడు రెవెన్యూ సిబ్బంది (విఆర్ఏలు) అదనంగా టీమ్ విస్తరణ..
- గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో అక్రమ షెడ్డుకు ప్రముఖ ప్రజాప్రతినిధి సిఫార్సులు..
- బౌరంపేట్ జగన్నాథ్"రెడ్డి" అక్రమ కట్టడానికి జిపివో ప్రకాష్ సహా విఆర్ఏల అండ..
- బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సురేందర్ "రెడ్డి" అక్రమ షెడ్డు..
- నోటీసులు జారీచేసిన దుండిగల్ తహశీల్దార్ చర్యల్లేవు ఎందుకు..? ముడుపులా..?
- సామాజికవర్గ పరంగా, ప్రజాప్రతినిధి సిఫార్సులను, తహశీల్దార్ అమలు..?

-5లో




గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో డిసెంబర్ 1న ఇలా ఉండగా..




గాగిల్లాపూర్ భూదాన్ భూమిలోని అదే షెడ్డు డిసెంబర్ 15న ఇలా నిర్మాణం చేపట్టారు.. ప్రస్తుతం పూర్తయింది..

# భారతీయ ప్రాచీన జ్ఞానంతో ప్రపంచ సమస్యల పరిష్కారం

## బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ 21వ వార్షికోత్సవంలో రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్ పెన్ పవర్:** సామాజిక ఐక్యతకు, జాతీయ ప్రగతికి ఆధ్యాత్మికత ఒక బలమైన పునాదిగా పనిచేస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో ప్రేరణ కలిగిన ప్రజలు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తారని, దేశ నిర్మాణానికి చురుగ్గా సహకరిస్తారని పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ 21వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం గచ్చిబౌలిలోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహించిన 'భారత కాలాతీత జ్ఞానం: శాంతి, పురోగతికి మార్గం' సదస్సులో రాష్ట్రపతి ప్రసంగించారు. భారతీయ ప్రాచీన జ్ఞానం, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న మానసిక, నైతిక, పర్యావరణ సమస్యలకు పరిష్కారం చూపుతుందని ఆమె అన్నారు. వేల ఏళ్లుగా భారతీయ

-4 లో

-4 లో


- ఉపాధి పథకానికి గాంధీ పేరు తొలగింపుతో దేశ ప్రతిష్టకు భంగం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్
- మహాత్ముని విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల సత్యాగ్రహ దీక్ష




# మోదీ, అమిత్‌షాలు మూల్యం చెల్లించుకోక తప్పదు

**హైదరాబాద్ పెన్ పవర్:** పథకాల నుంచి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తొలగించడం ద్వారా ఆయన ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. ఈ చర్య దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశమన్నారు. ఇలాంటి చర్యల ద్వారా కేంద్రం రాజ్యాంగాన్ని మార్చేందుకు, మనువాద రాజ్యాంగాన్ని అమలుచేసేంద%రి%కు కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్ముని పేరును తొలగించడాన్ని నిరసిస్తూ పీసీసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఎంజీ రోడ్డులోని గాంధీజీ విగ్రహం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 2014లో ఈ పథకానికి నిధులు కోత పెట్టారని, ఇప్పుడు పేరు మార్చడంతోపాటు అమలు భారాన్ని రాష్ట్రాలపై మోపుతూ క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ పేరు మారుస్తామని స్పష్టంచేశారు.

# పావని కన్‌స్ట్రక్షన్‌పై మమకారం..! ప్రభుత్వ భూమికి శఠగోపం..!






పావని కన్‌స్ట్రక్షన్ అనుమతులకు ప్రధాన కారకుడు అయిన, ఏడి సర్వేయర్ శ్రీనివాస్, చేతివాటం ప్రదర్శించడంలో నిష్ణాతులుగా కుత్బుల్లాపూర్, గాజులరామారంలో నిరూపించుకున్నారు.. ప్రభుత్వ భూములను పరులకు కట్టబెట్టడంలో ప్రజ్ఞాశాలి.. కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం దేవేందర్ నగర్‌లోని సర్వే నెంబర్ 328 పట్టాభూమి పేరుతో, సర్వే నెం.329 ప్రభుత్వ భూమిని కబ్జాదారునికి కట్టబెట్టిన లంచగొండి అధికారిగా పలువురు ఆరోపిస్తున్నారు.. మరోవైపు "అవినీతి నిరోధక శాఖ" అధికారులు కూడా ఇలాంటి తిమింగళాలను వదిలేసి, ఏసిబి తమ ఉనికిని చాటుకునే విధంగా, చిన్న చిన్న ఉద్యోగులపై, రూ.10 వేలు 5 వేలు లంచం తీసుకున్నారని, ఏదో ఘనకార్యం సాధించినట్టు ట్విట్టర్ పోస్టులు హాస్యాస్పదంగా ఉన్నాయని, పలు విమర్శలు ఉన్నాయి.. ఈ మొత్తం కబ్జా వ్యవహారాల్లో, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, తహశీల్దార్లు, కీలకంగా సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది. ఒక్క కుత్బుల్లాపూర్ లోనే కోకొల్లలు ఉన్నాయి. ఈ కబ్జాల నియంత్రణలో అధికారులు దృష్టి పెట్టక లేకపోయినా..! సహకరించడంలో మాత్రం కీలకపాత్ర పోషిస్తున్నారు.. అధికారపార్టీ పాలకులు సరైనవాళ్ళే అయితే..! 90 శాతం అధికార యంత్రాంగం జైల్లోనే ఉంటారు.. కాకపోతే పాలకులే ప్రజలకు శాపంగా తయారయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బాచుపల్లి తహశీల్దార్‌కు..! ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదు..

ఈ నేపథ్యంలోనే పావని కన్‌స్ట్రక్షన్ ఆక్రమణపై శనివారం బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో, ఆకుల సతీష్ టీమ్ అధికారికంగా ఫిర్యాదు చేశారు.. అనంతరం ఫిర్యాదు దారులు మాట్లాడుతూ, తక్షణమే సంబంధిత అన్ని శాఖలతో జాయింట్ సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమి, నాలా, బండ్లబాటను స్పష్టంగా గుర్తించి కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మాణం దాదాపుగా 15 అంతస్తులు పూర్తయినందున, వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయడమే కాకుండా, ప్రభుత్వ భూమిలో నిర్మించిన భవన భాగాలను కూల్చివేయాలని వారు కోరారు.

అదేవిధంగా ప్రభుత్వ భూమి ఆక్రమణ స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో, పావని ఇన్‌స్ట్రక్షన్‌పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అక్రమాలకు మద్దతుగా తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన రంగారెడ్డి జిల్లా ఏడి సర్వేయర్ శ్రీనివాస్‌పై కూడా క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. అలాగే పావని కన్‌స్ట్రక్షన్‌కి ఇచ్చిన అన్ని అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం, హైడ్రా విభాగం తక్షణమే దృష్టి సారించి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని స్పష్టంగా కోరారు..ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

- 3 పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండలం, నిజాంపేట గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 331లో పావని కన్‌స్ట్రకన్ చేపట్టిన భారీ భవన నిర్మాణం, తీవ్ర వివాదాలకు నిలయంగా తయారైంది.. సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతున్న తరుణంలో, హెచ్ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకొని 23 అంతస్తులతో చేపట్టిన ఈ నిర్మాణంలో ప్రభుత్వ భూమి ఆక్రమించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.. అనుమతులు తీసుకున్న, పరిధిని దాటి ప్రభుత్వ భూమి, నాలా, బండ్లబాటలను ఆక్రమించి కొనసాగుతోందన్న ఆరోపణలపై అధికార యంత్రాంగం మౌనంగా ఉండటం స్థానికుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది..

నిజాంపేట గ్రామంలో సర్వే నెంబర్ 331లో మొత్తం 8,878 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారీ భవన నిర్మాణానికి, 2022లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నుండి మాన్యువల్ అనుమతులు మంజూరు అయ్యాయి..అప్పట్లో దీని వెనుక బడా బీఆర్ఎస్ నేతల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. అయితే, ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే, అనుమతులున్న భూమి కంటే..! అదనంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 334లోని సుమారు 2700 చదరపు గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణ..!అదేవిధంగా నాలా స్థలం మరియు బండ్లబాటను ఆక్రమించి అక్రమంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ అక్రమాలపై గతంలోనే ఫిర్యాదు చేసినప్పటికీ, హెచ్ఎండిఏ కొద్ది రోజులు నిర్మాణ పనులు నిలిపివేసిన, అనంతరం మళ్లీ నిర్మాణానికి లైన్ క్లియర్ చేయడం అనుమానాలకు తావిస్తోంది..

## ప్రభుత్వ భూముల ఆక్రమణకు తప్పుడు ఏడి సర్వేలు..

బాచుపల్లి మండలం నిజాంపేట్ గ్రామ పరిధిలో నిర్మిస్తున్న "పావని కన్‌స్ట్రక్షన్" నిర్మాణ దారులకు, తప్పుడు ఏఎఇ సర్వే నివేదిక కీలకంగా మారింది.. అప్పటి రంగారెడ్డి జిల్లా ఏడి సర్వేయర్‌గా, ఆ తరువాత మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ ఏడి సర్వేయర్‌గా పనిచేసిన శ్రీనివాస్ (గతంలో ఏసీబీకి పట్టుబడినట్టు సమాచారం) ఇచ్చిన తప్పుడు ఏడి సర్వే నివేదికతో అనుమతులు లభించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ప్రభుత్వ భూమి, నాలా, బండ్లబాట ఎలాంటి ఆక్రమణలు ఉన్నప్పటికీ, లేవని వాస్తవాలకు విరుద్ధంగా రిపోర్ట్ తయారు చేసి, అక్రమ నిర్మాణానికి మద్దతుగా వ్యవహరించారని స్థానికులు ఆరోపించారు. ఈ తప్పుడు ఏడి సర్వే రిపోర్ట్ ఆధారంగానే ప్రస్తుతం అక్రమ నిర్మాణం కొనసాగుతుండగా, గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా సహకరించడం విశేషం అంటూ.. ఫిర్యాదు దారులు ఆరోపిస్తున్నారు.. మరోవైపు ప్రస్తుతం కలెక్టర్ కార్యాలయం నుండి పావని కన్‌స్ట్రకన్ అక్రమాలను సక్రమం చేసే ప్రయత్నాల్లో ఉందన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి..

### మోదీ, అమిత్‌షాలు మూల్యం

## చెల్లించుకోక తప్పదు

-3 పేజి తరువాయి

పథకాన్ని ఎత్తివేసే కుట్ర: శ్రీధర్‌బాబు

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. దీన్ని పూర్తిగా రద్దుచేసేందుకు కేంద్రం దురాలోచనలు చేస్తుందని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గాంధీజీ పేరును పథకం నుంచి తొలగించడంతో ప్రతి భారతీయుడి హృదయం తల్లడిల్లుతోందన్నారు. దీక్షలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, నవీన్‌యాదవ్, వెడ్మ బొజ్జు, నేతలు కోదండరెడ్డి, వి.హనుమంతరావు, కోట నీలిమ, పి.వి.రవిశేఖర్‌రెడ్డి, సంపత్‌కుమార్, దీపిక్ జాన్, ఫిరోజ్‌ఖాన్, ఆదం సంతోశ్‌కుమార్, రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్‌లో ఫ్లెక్సీ వివాదం.. బీఆర్ఎస్ వినూత్న నిరసన

-3 పేజి తరువాయి

పోలీసులు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడ్డారు. ఈ క్రమంలో అధికారులకు నాయకులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు జోక్యం చేసుకొని పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**బీఆర్ఎస్ గుర్తింపు వాడటం సరికాదు**

స్టేషన్ ఘన్‌పూర్: పార్టీ మారిన తరువాత కూడా భారత రాష్ట్ర సమితి పార్టీలోనే ఉన్నానని కడియం శ్రీహరి అసెంబ్లీ స్పీకర్‌కు లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వడం రాజకీయ నైతికతకు విరుద్ధమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని, పార్టీ మారిన కడియం స్పష్టమైన రాజకీయ వైఖరితో ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన శ్రీహరి అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారని గుర్తు చేశారు. కానీ, తాజాగా ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పీకర్‌కు అఫిడవిట్ ఇవ్వడం రాజకీయంగా తప్పు దోవ పట్టించే చర్య అని వారు విమర్శించారు.

# భారతీయ ప్రాచీన జ్ఞానంతో ప్రపంచ సమస్యల పరిష్కారం

-3 పేజి తరువాయి

నాగరికత సత్యం, న్యాయం, కరుణ, ప్రకృతితో మమేకమై జీవించడం వంటి సూత్రాలపై ఆధారపడి ఉందని గుర్తుచేశారు. వసుధైక కుటుంబం భావన నేటి ప్రపంచ శాంతికి అత్యంత అవసరమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా భారతీయ ప్రాచీన జ్ఞానానికి ప్రపంచ గుర్తింపు లభించిందని... తద్వారా ప్రపంచ శాంతికి, మానవ కల్యాణానికి అగ్రదూతగా భారత్ నిలిచిందని ఆమె తెలిపారు. భౌతిక అభివృద్ధితో మాత్రమే జీవితంలో సుఖశాంతులు లభించవని... అంతర్గత స్థిరత్వం, భావోద్వేగాల నియంత్రణ, విలువలతో కూడిన ఆలోచన చాలా అవసరమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధిని కాంక్షించే సమతుల అభివృద్ధి ఉపనిషత్తుల సారాంశానికి అనుగుణంగా ఉందని రాష్ట్రపతి చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం మనకు స్వావలంబన నేర్పుతోందన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రకృతితో సహజీవనం చేయాలనే భారతీయ ఆలోచన విధానం నుంచి ఉద్భవించాయని వివరించారు. భారతీయ విలువలను వివిధ దేశాలకు వ్యాపింపజేస్తున్నాయంటూ బ్రహ్మకుమారీస్ సంస్థను రాష్ట్రపతి అభినందించారు. 21 ఏళ్లుగా విలువలతో కూడిన వ్యక్తిత్వ నిర్మాణం, శాంతి, సానుకూలతలు పెంపొందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

మానవాళికి విలువలు నేర్పుతున్నాం: గవర్నర్

శాంతి, కరుణ, ఆత్మనియంత్రణ, సామరస్యం, శాంతియుత సహజీవన విలువలను మన దేశం యుగాలుగా మానవాళికి అందించిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. వేగవంతమైన శాస్త్రీయ పురోగతితో పాటు ఒత్తిడి, సంఘర్షణలు, పర్యావరణ సమస్యలు, నైతిక అయోమయాన్ని మానవాళి నేడు ఎదుర్కొంటోందన్నారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, బ్రహ్మకుమారీస్ సంయుక్త ప్రధాన నిర్వాహకుడు రాజయోగి బి.కె.సంతోష్ దీక్షిత్, అదనపు ప్రధాన కార్యదర్శి రాజయోగి బి.కె.మృదుంజయ, హైదరాబాద్ డైరెక్టర్ రాజయోగిని బి.కె.కుల్దీప్ తదితరులు పాల్గొన్నారు.

**సేవా ప్రాజెక్టుల ప్రారంభం**

తెలంగాణలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా ప్రాజెక్టులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించారు. వృద్ధుల కోసం సంజీవని, పాఠశాల ఉపాధ్యాయుల కోసం విలువల ఆధారిత శిక్షణ కార్యక్రమాలు, డిజిటల్ వ్యసనాన్ని తగ్గించేందుకు యువత, కార్పొరేట్ రంగం కోసం డిజిటల్ వెల్‌నెస్ కార్యక్రమాలను ప్రారంభించారు. అంతకుముందు శాంతి సరోవర్ ప్రాంగణంలో రాష్ట్రపతి మొక్కలు నాటారు.

# దేశంలో పౌర చైతన్యం క్షీణిస్తున్నదా?

ప్రజాస్వామ్య వ్యవస్థ కేవలం ఎన్నికలు, ఓట్లు, ప్రభుత్వాల మార్పిడికే పరిమితం కాదు. పౌరులలో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సమాజంపై స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం సజీవంగా నిలుస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, లౌకికవాదం, జాతీయ ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలు సమాజంలో బలపడాలంటే అవి చిన్ననాటినుంచే పౌరుల మనసుల్లో నాటుకుపోవాలి. ఇలాంటి విలువలను తీర్చిదిద్దే ప్రధాన సాధనం సామాజిక శాస్త్రాలు. అయితే నేటి పరిస్థితుల్లో ఈ సామాజిక శాస్త్రాలు విద్యా వ్యవస్థలో, సమాజంలో క్రమంగా పక్కకు నెట్టబడుతున్నాయి. ఇది భవిష్యత్ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హెచ్చరికగా భావించాలి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం.మన దేశం ప్రజాస్వామ్యమని గర్వంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రజాస్వామ్యానికి అవసరమైన పౌర చైతన్యం రోజు రోజుకు తగ్గిపోతోంది. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు పెరిగి "నేను-నాది" అనే సంకుచిత భావన సమాజాన్ని కబళిస్తోంది. ఫలితంగా కుల, మత, ప్రాంతీయ విభేదాలు బలపడుతూ, సామాజిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. దీనివల్ల దేశాభివృద్ధే గుదిబండగా మారుతోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి సమాజాన్ని అర్థం చేసుకునే శాస్త్రాలైన చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, భూగోళ శాస్త్రం వంటి సామాజిక శాస్త్రాలపై పెరిగిన నిర్లక్ష్యం. నేటి విద్యా వ్యవస్థలో వైద్య, ఇంజినీరింగ్, శాస్త్రసాంకేతిక, వాణిజ్య విద్యలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే సామాజిక శాస్త్రాలను రెండో స్థాయికి పరిమితం చేస్తున్నాం. సాంకేతిక నైపుణ్యం ఉన్న వారు అవసరమే కానీ, సామాజిక అవగాహన లేని వ్యక్తులతో దేశాన్ని సరైన దిశలో నడిపించడం సాధ్యం కాదు. ఓటు హక్కు ఎందుకు విలువైనది ప్రజాప్రతినిధులను ఎన్నుకునేటప్పుడు ఏ అంశాలను పరిశీలించాలి ప్రభుత్వాలు చేసే విధానాలు మన జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయి పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత సామాజిక శాస్త్రాలదే. కానీ నేటి తరానికి ఈ అంశాలు సరిగా బోధించబడకపోవడం వల్లే ఓటు విలువ తగ్గిపోతుంది, ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో అపసవ్య ధోరణులు పెరుగుతున్నాయి. సామాజిక శాస్త్రాలను కేవలం పరీక్షల కోసమే చదివి ఉద్యోగాలు సాధిస్తే, వాటి అసలైన ఉద్దేశం నెరవేరినట్లుకాదు. చరిత్ర తెలియని తరానికి దేశ గతం అర్థం కాదు. ఆర్థిక శాస్త్రంపై అవగాహన లేనివాళ్లకు అసమానతల అసలు కారణాలు తెలియవు. పౌరశాస్త్రం తెలియకపోతే రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, విధులు స్పష్టంగా అవగతం కావు. ఫలితంగా బాధ్యత లేని పౌర సమాజం తయారవుతుంది. ఈ పరిస్థితుల్లో నైతిక ప్రవర్తన పెంపొందించే మార్గాలపై చర్చ అవసరం. ఈ సందర్భంలో చైనాలో అమలులో ఉన్న సోషల్ క్రెడిట్ స్కోర్ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చింది. పౌరులు చేసే పనుల ఆధారంగా వారికి మంచి లేదా చెడు రేటింగ్ ఇస్తూ, మంచివారికి ప్రోత్సాహం, తప్పులు చేసిన వారికి పరిమితులు విధించే విధానం ఇది. సామాజిక సేవలు, రక్తదానం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం, పేదలకు దోహదం, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం వంటివన్నీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుతాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, సామాజిక బాధ్యతారాహిత్యం, తప్పుడు ప్రచారాలు వంటి చర్యలు క్రెడిట్‌ను తగ్గిస్తాయి. ఈ విధానం అక్కడ ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ, నిఘా వ్యవస్థల సహాయంతో అమలవుతోంది. అయితే భారతదేశంలో ఇలాంటి విధానం అమలు

చేయాలంటే వ్యక్తిగత స్వేచ్ఛలు, రాజ్యాంగ హక్కులు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయినప్పటికీ నైతిక ప్రవర్తనకు ప్రోత్సాహం ఇచ్చే విధానాలపై కనీసం సమగ్ర చర్చ జరగడం అత్యావశ్యకం. మరింత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ తరహా బాధ్యత ప్రమాణాలను రాజకీయ పార్టీలకు, నాయకులకు వర్తింపజేయడం. ఎన్నికల హామీలు, పాలనలో పారదర్శకత, అవినీతిపై చర్యలు, ప్రజలకు జవాబుదారీతనం వంటి అంశాలను మదింపు చేసే సోషల్ క్రెడిట్ స్కోర్ సామాజిక పరపతి విలువ (స్వతంత్ర వ్యవస్థ) పరిధిలోకి తీసుకువస్తే.. రాజకీయ అవినీతి గణనీయంగా

తగ్గే అవకాశం ఉంటుంది. అప్పుడే ప్రజాస్వామ్య విలువలు బలపడతాయి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, మేధావులు, పౌర సమాజం కలిసి ఈ విషయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. సామాజిక శాస్త్రాల పునరుజ్జీవనం లేకుండా ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. విలువలను అర్థం చేసుకుని జీవించే పౌరులే దేశాన్ని నిజమైన అర్థంలో అభివృద్ధి పథంలో నడిపించగలరు.




# రెవెన్యూ వ్యవస్థ..! భూములు కాపాడటానికా..? కట్టబెట్టడానికా..?

## దుండిగల్ రెవెన్యూ అధికారుల బరితెగింపు కబ్జాలకే ప్రాధాన్యత..?

- కబ్జాల సహకారానికి గతంలో ఇద్దరే, ప్రస్తుతం జిపివో లతో కలిపి ఏడుగురి టీమ్..
- వీళ్ళకు తోడు రెవెన్యూ సిబ్బంది (విఆర్ఏలు) అదనంగా టీమ్ విస్తరణ..
- గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో అక్రమ షెడ్డుకు ప్రముఖ ప్రజాప్రతినిధి సిఫార్సులు..
- బౌరంపేట్ జగన్నాథ్"రెడ్డి" అక్రమ కట్టడానికి జిపివో ప్రకాష్ సహా విఆర్ఏల అండ..
- బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సురేందర్ "రెడ్డి" అక్రమ షెడ్డు..
- నోటీసులు జారీచేసిన దుండిగల్ తహశీల్దార్ చర్యల్లేవు ఎందుకు..? ముడుపులా..?
- సామాజికవర్గ పరంగా, ప్రజాప్రతినిధి సిఫార్సులను, తహశీల్దార్ అమలు..?

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 20:** మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో ప్రభుత్వ భూములు, భూదాన్ భూములకు రక్షణ లేకుండా పోయింది.. కబ్జాలను అరికట్టడానికి, నూతన తహశీల్దార్‌లు రంగంలోకి దిగారని గొప్పలు చెబుతున్న అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారు.. మరో హాస్యాస్పద విషయం ఏమిటంటే, కబ్జాల నియంత్రణలో భాగంగా "దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ పరిధిలో ఐదుగురు "జిపివో" (విఆర్వో)లను నియామకం ప్రశ్నార్థకంగా మారింది.. వారిపై గొప్పలు చెప్పిన తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, జిపివోలు, ప్రస్తుతం ఇప్పుడు ఏం చేస్తున్నారో చెపుతారా..? అంటే బహుశా సమాధానం కూడా ఉండదేమో..! చివరికి అధికార యంత్రాంగమే కబ్జాలకు సహకరించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని స్పష్టమవుతుంది.. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో "జగన్నాథ్ రెడ్డి" అక్రమ నిర్మాణం చుట్టూ జిపివో ప్రకాష్ తిరుగుతున్నది, చర్యలకా..? సహకరించడానికా..? తెలియదు కానీ, సంబంధిత అక్రమ నిర్మాణం, గుంతలు తీసి పిల్లర్‌ల నుండి, స్లాబు వేసే స్థాయికి వచ్చిందంటే అది కేవలం ఆర్ఐ, జిపివో, విఆర్ఏల పాత్రతో పాటు, తహశీల్దార్ సహకారం లేకుండా సాధ్యమేనా..? అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి..? నాగరాజు అక్రమ కట్టడంలోనూ భారీగా ముడుపులు ముట్టినట్టు సమాచారం.. అందుకే చర్యలకు వెళ్ళలేక దుండిగల్ రెవెన్యూ అధికారులు,మొహం చాటేస్తున్నట్టు వినికిడి..


గాగిల్లాపూర్ భూదాన్ భూములు మేడ్చల్ జిల్లా కలెక్టర్ 2025 జనవరి- ఫిబ్రవరి నెలలో "22-ఎ నిషేధిత" జాబితాలో పెట్టినప్పటికీ.. దుండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి నిర్లక్ష్యం, ప్రభుత్వ భూములు పరాధీనం అవుతున్నాయి.. రెవెన్యూ అధికారులు, ప్రముఖ ప్రజాప్రతినిధి సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తున్నారు..! కలెక్టర్ ఆదేశాలను కూడా ధిక్కరించి, భూదాన్ భూమి కబ్జాదారునికి దుండిగల్ తహశీల్దార్ అండగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతుంది.. అందుకు గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో, పూర్తిచేసిన అక్రమ షెడ్డు ప్రత్యక్ష నిదర్శనం..




గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో డిసెంబర్ 1న ఇలా ఉండగా..




గాగిల్లాపూర్ భూదాన్ భూమిలోని అదే షెడ్డు డిసెంబర్ 15న ఇలా నిర్మాణం చేపట్టారు.. ప్రస్తుతం పూర్తయింది..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before [illegible] show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు ఇదే..

### భూదాన్ భూమిలో షెడ్డుకు.. ప్రజాప్రతినిధి సిఫార్సులు..?

మరోవైపు ఈ భూ కబ్జాలకు ఒక్కో సామాజిక వర్గం ప్రాతిపదికన, అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నట్టు, తప్పుడు అధికారుల విధులు తేటతెల్లం చేస్తుంది.. అందుకు ఉదాహరణగా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో అధికారుల విధుల నిర్వహణ అక్రమార్కుల కోసమే అన్నట్టు తయారైంది. కులమే బలంగా, సామాజిక వర్గమే సహకారంగా కబ్జాలు హద్దు మీరుతున్నాయి.? ఓ ప్రముఖ ప్రజాప్రతినిధి సిఫార్సులతో..! గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 145 భూదాన్ భూమిలో అక్రమ షెడ్లకు అండగా ఉండటం, దుండిగల్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం.. రెవెన్యూ అధికారులు, చట్టాలు అమలు చేయలేక పోయినా, పనికిమాలిన సిఫార్సులు అమలు చేయడంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. గాగిల్లాపూర్ భూదాన్ భూమిలోని సంబంధిత అక్రమ షెడ్డు నిర్మాణం.. సిఫార్సులు చేసిన ప్రజాప్రతినిధికి చెందిన సామాజిక వర్గంగా ఆరోపణలు ఉన్నాయి.. కబ్జాల నియంత్రణలో భాగంగా జిపివో ల నియామకం, పెడదారి పడుతుందా..? కబ్జాల కోసమే అన్నట్టు తహశీల్దార్ స్పష్టతను ఇస్తున్నారా..?



బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఆర్ఐ సౌజన్యంతో, నాగరాజు నిర్మాణం..



బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో సురేందర్ రెడ్డి షెడ్డు..

**బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో 2024 మే 7న నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుపై నేటికీ చర్యలు తీసుకోక పోవడం కొందరు లంచగొండి అధికారులకు నిదర్శనమైతే..! అదే 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు 22-ఎ నిషేధిత జాబితాలో, ఉన్న 227 ప్రభుత్వ భూమిలోనే జిల్లా కలెక్టర్ అండతో సీసీరోడ్డు నిర్మాణం పూర్తయింది.. గాగిల్లాపూర్ భూదాన్ భూమిని ఇంతకు ముందున్న కలెక్టర్ గౌతమ్ పోట్రు, తమ రెవెన్యూ అధికారుల ద్వారా జారీచేసిన "ఎన్‌వోసి"లు, రిజిస్ట్రేషన్‌ల వ్యవహారంపై పొరపాటును గ్రహించిన కలెక్టర్, నిషేధిత జాబితాలో పెట్టారు.. మళ్ళీ ప్రజాప్రతినిధి అండతో భూదాన్ భూమి కబ్జా మొదటికే వచ్చింది..**



బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో.. జగన్నాథ్ "రెడ్డి" అక్రమ నిర్మాణం.. ప్రస్తుతం స్లాబు దశకు వచ్చింది..

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణంపై కదలిక

**ములుగు, డిసెంబర్ 20 పెన్ పవర్:** చారిత్రక ఓరుగల్లు నగర విస్తీర్ణం.. 407.77 చదరపు కి.మీ., సుమారు 13 లక్షల జనాభా వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో నివాసం ఉంటున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత స్థానంలో నిలిచిన ఈ నగరంలో భూగర్భ మురుగునీటి కాలువల వ్యవస్థ నిర్మాణంలో అడుగులు పడనున్నాయి. రూ.5,257.2 కోట్ల వ్యయ అంచనాతో రెండు ఫేజ్‌ల్లో పనులు చేపట్టేలా డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టుతో కూడిన ప్రతిపాదనల దస్త్రం కొంతకాలం కిందటే ప్రభుత్వానికి చేరింది.

# గోరంట్ల పాపమ్మ నేత్రదానం: 480 మందికి చూపు ప్రసాదం

**మక్తల్, డిసెంబర్ 20 పెన్ పవర్:** గద్వాల: వయోభారంతో మరణించిన గోరంట్ల పాపమ్మ, తన మరణానంతరం నేత్రాలను దానం చేయాలన్న కోరిక మేరకు, ఆమె కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ కు సమాచారం అందించారు. ఈ మేరకు చైర్మన్ Ln అంబటి నటరాజ్ మరియు LV ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ శివ స్పందించి, 17.12.2025 ఉదయం 6:30 గంటలకు కార్నియాను సేకరించారు. ఇప్పటివరకు 240 మంది కార్నియా దానం చేసి 480 మందికి చూపును ప్రసాదించారని Ln అంబటి నటరాజ్ తెలిపారు.

# భారతీయతకు నిలువుటద్దం చీర కట్టు

**హైదరాబాద్, డిసెంబర్ 20 పెన్ పవర్:** అనాదిగా భారత ఉపఖండ సాంస్కృతిక వారసత్వానికి, నేతన్నల హస్తకళా నైపుణ్య వికాసానికి పెట్టింది పేరు మహిళలు ధరించే సప్తవర్ణాల చీర. ఎలాంటి కుట్లు లేకుండా పొడవైన పలు అద్భుత డిజైన్లతో చీరను మహిళలు నడుం చుట్టు ధరించి, కొంగును భుజాన వేసుకొని చక్కటి సింగులతో కాళ్ల వరకు వేలాడే విధంగా బొడ్లో చెక్కుకుని, శరీరానికి హత్తుకునే విధంగా జాకెట్ ధరించి మహిళల అందాలను ద్విగుణీకృతం చేసే చీర మన భారతీయతకు మరుపురాని చిహ్నం. చీర కట్టు, నుదుటిన బొట్టు, కళ్లకు కాటుకతో భారతీయత ఉట్టిపడే సనాతన సాంప్రదాయం మన స్త్రీ సమాజానికే వన్నె తెచ్చి పెడుతున్నది. ఇండస్ వ్యాలీ సంస్కృతిగా క్రీస్తుకు పూర్వం 2,800 – 1,800 కాలంలో ప్రారంభంపైన చీర కట్టు నేటికీ అంతే ఆదరణను కలిగి ఉంటున్నది. నవ్య చీరల రూపం క్రీ పూ 300ల్లో రావటం, క్రీ శ 1200ల్లో చీరలు నేత సంబంధిత పరిశ్రమలు ఏర్పడడం, బ్రిటీష్ పాలన సమయంలో 1600–1940ల్లో చీరలకు ఆధునిక రూపం ఇవ్వడం, 1950ల్లో సినిమాల ద్వారా చీర కట్టు ప్రచారం కావడం, 2015 నుంచి "అంతర్జాతీయ చీరల దినోత్సవం (ఇంటర్నేషనల్ సారీ డే)" నిర్వహించుకోవడం జరుగుతోంది. మహిళలు చీరలను దాదాపు 80 రకాలుగా ధరించడం గమనిస్తున్నాం. ఇండియాతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో చీరలను ధరించడం మన మహిళలకు అలవాటుగా మారింది. చీర కట్టులో మహిళలు అందంగా కనిపించడం, చీరలు స్త్రీ సమాజ చిహ్నాలుగా మారడం గమనిస్తున్న

ప్రపంచ మానవాళి ప్రతి ఏట 21 డిసెంబర్‌న "అంతర్జాతీయ చీరల దినోత్సవం (ఇంటర్నేషనల్ సారీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆధునిక డిజిటల్ యుగంలో చక్కటి అంచుల రంగులు/డిజైన్‌లో తో ఆర్గాంజా చీరలు, బోల్డ్ నియాన్ చీరలు, బెనారస్ చీరలు, బార్డర్‌లెస్ చీరలు, టిష్యూ చీరలు, పస్టెల్ సెక్విన్ చీరలు, 3డి బొమ్మలు కలిగిన చీరలు, టస్సెర్ చీరలు, ఇక్కత్ చీరలు, చందేరీ చీరలు, పైథాన్ చీరలు, పటోలా చీరలు, భుజ్ బంధనీ చీరలు, మెటాలిక్ చీరలు, జిమ్మీ ఛూ చీరలు, వెల్వెట్ చీరలు లాంటి డిజైనర్ సారీస్‌ను మహిళలు మక్కువతో ధరించడం చూస్తున్నాం. ఏపీలోని వెంకటగిరి పట్టణం చేనేత వస్త్ర నైపుణ్యాలకు వెంకటగిరి సిల్క్ చీరలు ప్రసిద్ధి చెందినవి. అదే విధంగా తెలుగు రాష్ట్రాల మహిళల మన్ననలు పొందిన చీరల్లో ఉప్పాడ పట్టు, పోచంపల్లి, గద్వాల్, కంచి కలంకారి, ఇక్కత్, ధర్మవం, హాండ్ ప్రింట్, మైసూర్ సిల్క్, చెట్టినాడ్, కసవు, మంగళగిరి, కంచీవరం లాంటి అనేక రకాలు ఉన్నాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా "ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి, సాంస్కృతిక పరిరక్షణ"లో భాగంగా మన వస్త్రాలంకరణల సంరక్షణకు పెద్ద పీట వేయడం జరిగింది. అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లతో చీరల ఉత్పత్తులు కొత్త పుంతలు తొక్కడానికి కారణమైన నేతన్నల హస్తకళా నైపుణ్యాలను ప్రశంసిస్తూ, చీర కట్టు ఆచారాన్ని కొనసాగిస్తూ, మహిళలు/బాలికలు మనదైన చీర కట్టుకు పట్టం కట్టి తమ సౌందర్యాలను పలు రెట్లు పెంచుకోవాలని కోరుకుందాం, గౌరవానికి ప్రతీకలుగా చీర కట్టును ప్రోత్సహిద్దాం.

# పుష్యమాస విశిష్టత

**హైదరాబాద్, డిసెంబర్ 20 పెన్ పవర్:** జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయబడుతుంది. చైత్ర పౌర్ణిమ రోజున చంద్ర సంచారం చిత్తా నక్షత్రమున అవుతుంది కనుక ఆ మాసానికి చైత్ర మాసమని, విశాఖ నక్షత్రమందు సంచరించుట వలన వైశాఖ మాసమని, ఇలా పన్నెండు మాసాల పౌర్ణములలో చంద్రుని సంచారం ఆధారంగా పేర్లను పూర్వీకులు నిర్ణయించారు. చంద్రుడు పూర్ణిమ రోజున పుష్యమి నక్షత్రములో సంచరించే మాసం పుష్యమాసం. "పుష్య అంటే పోషణ శక్తి కలిగినది" అని అర్థం.ముహుర్తాలు లేని నెలలను శూన్య మాసాలంటారు. మీన మాసంతో కూడిన చైత్రమాసం, మిధున మాసంతో కూడిన ఆషాడ మాసం, కన్యా మాసంతో కూడిన భాద్రపద మాసం, ధనుర్మాసంతో కూడిన పుష్య మాసాలను శూన్య మాసాలంటారు. పుష్యం శీతకాలంలో వస్తుంది. శూన్యమాసమై, గృహ ప్రవేశాలు, శంకు స్థాపనలు, వివాహాది శుభ శోభనాలకు వీలు లేకున్నా, జపతప ధ్యానాదులకు, పితృ దేవతలను పూజించడానికి ఉద్దిష్టమైన మాసమిది. శ్రావణ పౌర్ణమి నుండి పుష్య పౌర్ణమి వరకు వేదాధ్యయయానికి, మంత్రాలు నేర్వడానికి పూర్వకాలం నుండి అనువైన సమయంగా చెప్పబడింది. పంటలు చేతికొచ్చే సమయం కూడా పుష్య మాసమే. కొత్త బియ్యం, కొత్త బెల్లం, నువ్వులు రైతుల చేతికి వస్తాయి. పుష్య మాసంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నువ్వులు బెల్లంతో చేసిన వంటకాలు శరీరం ఉష్ణోగ్రత పెంచి చలి ప్రభావం నుంచి రక్షిస్తాయి. ధాన్యలక్ష్మీతో పాటు ధనలక్ష్మీ రైతుల చెంత చేరుతుంది. రైతులకు పంట చేతికి అందే కాలం కనుక ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి రూపేణ విష్ణుమూర్తి సమేత మహా లక్ష్మిని పూజించడం సనాతన సాంప్రదాయాచరణగా ఉంది. పుష్యమాసం శనీశ్వరుడికి పరమ ప్రీతికరం. ఎందుకంటే ఆయన జన్మనక్షత్రం పుష్యమి. ఈ నెలంతా శనైశ్చరుణ్ని పూజించే వారిపట్ల శని ప్రసన్నుడై శుభాలు కలిగిస్తాడని పురాణాలు తెలుపుతున్నాయి. అంతే గాక గరుడ పురాణంలో నాభిస్థానం శని స్థానం అని చెప్పబడింది. పుష్య మాసాధిపతియైన శని మరియు నక్షత్రాధిపతియైన గురువును పూజించడం వల్ల విశేష ఫలితాలు వస్తాయని విశ్వాసం. పుష్య అమావాస్య దినాన "శనికి తైలాభిషేకం" నిర్వహించడం ద్వారా శనిబాధ నివృత్తి కలుగుతుంది. వస్త్ర, తిల, అన్నదానాల వల్ల కూడా శని దోషాలు తొలగిపోయి శుభ ఫలితాలు సిద్ధిస్తాయి. ఏలిననాటి శనితో బాధపడేవారు ఈ మాసంలో రోజూ ఉదయానే శుచిగా స్నానం చేసి శనీశ్వరుణ్ణి భక్తితో ప్రార్థిస్తారు. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నవ్వులు దానమిస్తారు. ఆయనకు ఇష్టమైన నువ్వులు, బెల్లం ఆహారంలో భాగం చేసుకుంటారు. శాస్త్రీయ కోణం చుస్తే ఈ రెండూ పదార్థాలు శరీరంలో వేడిని పెంచి చలి నుంచి రక్షిస్తాయి. పుష్య పౌర్ణమి స్నానాలు సకల శ్రేయోదాయకాలు. ఉత్తరాయణ పుణ్య కాలం, తెలుగు వారి పెద్ద పండుగ "సంక్రాంతి" వచ్చేదీ ఈ మాసంలోనే. సూర్యుడు ధనురాశి నుండి మకరరాశిలో ప్రవేశించేదే మకర సంక్రాంతి. ఉత్తరాయణ కాలంలో తిల ధేను ధానాలు, తిల తైలాదులతో శివాలయాలలో దీప దానం, శివారాధనం, శివుని ఘృతముచే అభిషేకించడం మహా ఫలం. నల్ల నువ్వులచే అభ్యంగన స్నానం, తిల హెూమం, తిల భక్ష్యం, తెల్ల నువ్వులచే దేవ తర్పణం, నల్ల నువ్వులచే పితృ తర్పణం చేయాలని ధర్మసింధు వివరిస్తున్నది. పౌర్ణమి తిథియందు పుష్యమి నక్షత్రంతో చంద్రుని కలయిక "పౌషీ పౌర్ణమి". గ్రహాధిపతి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడం చేత "మకర సంక్రమణ" అవుతుంది. ఉత్తరాయణంలో సూర్యదేవ, సూర్య కిరణ ఆరాధన చేస్తారు. పంచాయతన పూజా విధానంలో గణపతిని భాద్రపద మాసంలో, అంబికా అమ్మవారిని ఆశ్వీయుజ మాసంలో, శివుని కార్తీక మాసంలో, విష్ణువుని మార్గశిర మాసంలో, సూర్య నారాయణుడిని పుష్య మాసంలో విశేషంగా కొలుస్తారు. ఈ పుణ్య కాలాన సూర్యోదయం నుండి ఐదు ఘడియలు (రెండు గంటలు) వరకు విశిష్ట తేజస్సును ప్రసరింపచేసే సూర్య కిరణాలు జీవ చైతన్యాన్ని ఊర్ధ్వ ముఖంగా ప్రసరింప చేయుటకు తోడ్పడతాయి. మానవ శరీరంలోని వెన్నెముక యందలి "విశుద్ధి చక్రము", కంఠ స్థానమునందున్న "షోడశ దళ పద్మము"నకు, హృదయ స్థాన మందున్న "అనాహత చక్ర ము"నకు మధ్యన ప్రకాశించే "ప్రజా కేంద్రము"... "మకర రాశిని" సూచిస్తుంది. ఇది మహా విష్ణువు నివాస స్థానం. అనాహత చక్రానికి నారాయణుడు అధిదేవత, అందువల్ల పుష్య పూర్ణిమ నాడు "ఓం నమో భగవతే వాసుదేవాయ" అని ఉపాసించుట చేత సిద్ధిత్వం కలుగుతుంది. మనుస్మృతి, గోభిల మునిచే విరచితమైన ధర్మస్మృతి ప్రకారం శ్రావణ పౌర్ణమి నుండి పుష్య పౌర్ణమి వరకు అభ్యసించిన వేద మంత్రాధ్యయనానికి ముగింపు పలికి, ఇతర విద్యలను మళ్ళీ శ్రావణం వచ్చే వరకు అభ్యసించే వారు. పుష్య పూర్ణిమ నాడు వేద మంత్ర ఉత్సర్జనము విధిగా చేసే ఆచారం ఉండేది. తమిళ నాట పుష్య పూర్ణిమను "పూసమ్" అంటారు. తైపూసమ్ ఉత్సవాన్ని జరుపు కుంటారు. తంజావూరు నందు ఉత్సవాన్ని వైభవంగా ఆచరిస్తారు. కుజ దోషము కాలసర్ప దోషము, సర్పదోషము, వివాహ అలస్యము, నిస్సంతానత్వం మున్నగు వాటికి స్త్రీ పురుషులు శ్రీ సుబ్రహ్మణ్య, అంగారక గ్రహారాధనలు సత్ఫలితాలను అందిస్తాయి. పుష్యమాసం తొలి అర్ధభాగంలో విష్ణుమూర్తిని పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. పుష్య శుక్ల విదియ నుంచి పంచమి వరకు శ్రీ హరిని తులసీ దళాలతో, సోమవారాల్లో శివుడిని మారేడు దళాలతోనూ, ఆదివారాల్లో సూర్యుణ్ణి జిల్లేడు పూలతోనూ అర్చించాలి. శుక్ల పక్షంలో వచ్చే అష్టమిరోజు పితృదేవతలను ఆరాధిస్తారు. ఈ మాసంలో శుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి అంటారు. ఈ రోజున ఏకాదశి వ్రతం ఆచరిస్తే పుత్ర సంతానం కలుగుతుందని విశ్వాసం. పుష్యమాసంలో వచ్చే పెద్ద పండుగ సంక్రాంతి. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే దినమే మకర సంక్రాంతి.సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగ చేస్తారు. ఈ రోజు ధాన్యరాశులనూ వ్యవసాయంలో సహకరించే పశువులనూ లక్ష్మీ స్వరూపంగా భావించి పూజిస్తారు. పుష్య బహుళ ఏకాదశిని విమలైకాదశి, సఫలైకాదశి, షట్తిలైకాదశి, కల్యాణైకాదశి అని పిలుస్తారు.మాసంలో ఆఖరు రోజైన అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. ఈ రోజు నది స్నానాదులు చేసుకుని దైవదర్శనం చేసుకుంటే శుభాలు కలుగుతాయి.

# గులాబీ కార్యవర్గ సమావేశానికి అంతా రెడీ

**హైదరాబాద్, డిసెంబర్ 20 పెన్ పవర్:**

కాంగ్రెస్ పాలనకు రెండేళ్లు పూర్తవుతున్నాయి. కాంగ్రెస్ పాలన తీరుపైన, ప్రజా సమస్యలపైన బీఆర్ఎస్ క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేస్తున్నా, ఆ పార్టీ అధినేత కేసీఆర్ మాత్రం రాజకీయ మౌనం పాటిస్తున్నారు. అయితే ఈ నెల 21వ తేదీన జరిగే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం, ఎల్పీ, పార్లమెంట్ సభ్యుల సమావేశంతో కేసీఆర్ రాజకీయ మౌనం విరమిస్తారన్న ప్రచారం గులాబీ పార్టీలో సాగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక నిర?యాలను కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు కారు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే ఈ సమావేశంలో ఏం జరగనుందో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.మరో జల ఉద్యమానికి కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారా..?ఈ నెల 21వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. ఇందులో పార్టీ కార్యవర్గ సభ్యులతోపాటు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొననున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన తీరు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తీరుతెన్నులపైన ప్రధానంగా చర్చ జరగనుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు, సర్పంచ్ ఎన్నికల ఫలితాల పైన సమీక్ష జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో పాటు ప్రధానంగా నదీ జలాల అంశాలపై ఓ కార్యాచరణకు కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి.

**1. క ృషా? జలాల వివాదం – కార్యాచరణ**

క ృషా? నదీ జలాల నిర్వహణను కు తెలంగాణ ప్రభుత్వం అప్పగించిందని, రాష్ట్ర ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని గులాబీ బాస్ కేసీఆర్ చెబుతున్నట్లు పార్టీ ముఖ్య నేతలు అంటున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న వ్యూహంతో కేసీఆర్ ఉన్నట్లు తెలుస్తోంది.

**2. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు జాప్యంపై సర్కార్‌పై**



**ఒత్తిడి**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు దాదాపు 90 శాతం పూర్తి చేసినట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు వరప్రదాయిని అయిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో జాప్యం జరుగుతుందన్నది బీఆర్ఎస్ నేతల ఆరోపణ. పది శాతం పనులను పూర్తి చేస్తే ఆ క్రెడిట్ కేసీఆర్‌కు దక్కుతుందన్న కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందన్నది బీఆర్ఎస్ లీడర్ల వాదన. దీంతో పాటు ఈ ప్రాజెక్టు కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం 90 %టీఎంసీ%ల కేటాయింపుల కోసం పోరాడితే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం 45 %టీఎంసీ%లకే అంగీకరించిందని విమర్శిస్తున్నారు. ఈ నిర?యం తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసే చర్యగా అభివరి?స్తున్నారు. ఈ అంశాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకెళ్లాలన్న యోచనలో కేసీఆర్ ఉన్నట్లు ఆయనకు సన్నిహితంగా ఉండే నేతలు చెబుతున్నారు.

**3. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గళం**

ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెరపైకి తెచ్చిన పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై కేసీఆర్ సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. గోదావరి జలాలను క ృషా? బేసిన్‌కు మళ్లించే ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు, ముఖ్యంగా దక్షిణ తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నది కేసీఆర్ భావన. దీనిని అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడుతూ, న్యాయపోరాటంతో పాటు ప్రత్యక్ష పోరాటాలకు కూడా పిలుపునిచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

**భారీ బహిరంగ సభ, క్షేత్ర స్థాయి కార్యాచరణకు పిలుపు**

నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను పెద్ద ఎత్తున ప్రజల ముందు పెట్టాలన్న ఆలోచనలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. ఇందుకు అనుగుణంగా "తెలంగాణ సమాజం మళ్లీ మేల్కొనాలి" అనే నినాదంతో మరోసారి జల ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా ఈ అంశాలపై కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి నేతలతో ఫాం హౌస్‌లో చర్చిస్తున్నట్లు సమాచారం. ప్రజా ఉద్యమంగా దీన్ని తీసుకెళ్లడం ద్వారా తెలంగాణ ప్రజల్లో మరోసారి చైతన్యం వస్తుందని, దీంతో పాటు గత కొద్ది కాలంగా స్తబ్ధుగా ఉన్న పార్టీ శ్రేణుల్లో మునుపటి ఉత్సాహం వస్తుందన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఈ అంశాలపై మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభ పెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. అదే రీతిలో నల్గొండలో కూడా బహిరంగ సభ పెడితే ఎలా ఉంటుందన్న చర్చ సాగినట్లు నేతలు చెబుతున్నారు. జిల్లాల వారీగా పర్యటనలు చేపట్టాలా, లేదా భారీ బహిరంగ సభ నిర్వహించాలా అన్న చర్చ ప్రస్తుతం సాగుతోంది. అవసరమైతే ఢిల్లీలో తెలంగాణ నీటి వాటా కోసం నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టాలన్న దిశగా ఆలోచనలు సాగుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఈ నెల 21వ తేదీన జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గులాబీ బాస్ కేసీఆర్ పూర్తి స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది

# లయోలా విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రిభట్టి



**హైదరాబాద్ పెన్ పవర్:** మెడ్చల్ జిల్లా అల్వాల్లో లయోలా విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా కలిశారు.భట్టి మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించే శక్తి విద్యే. నైపుణ్యంతో పాటు మానవ విలువలు కలిగిన విద్య అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలోని 100 ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మార్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా జిడిపి వృద్ధికి దోహదం చేస్తున్నాం. అలాగే, సమాన విద్యా అవకాశాల కోసం 100 "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" నిర్మాణం వేగంగా సాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో లిమూలధనం ం ఆవిష్కరణ ె ఉత్పాదకతలి అనే సూత్రం వైపు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.విద్య కేవలం డిగ్రీ సంపాదనకోసం కాకుండా, విలువలు మరియు సమాజ బాధ్యతలు కలిగిన పౌరులను తీర్చిదిద్దే శక్తిగా మారాలి. ఐదు దశాబ్దాల విజయప్రస్థానంలో లయోలా విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలని అన్నారు

## పార్టీని సంస్థాగంతగా బలోపేతం చేసేందుకు కెసిఆర్ ప్రణాళికలు

**హైదరాబాద్ డిసెంబర్ 20: పెన్ పవర్:** మాజీ సిఎం కెసిఆర్ నదుల అనుసంధానం పేరుతో ఎపి జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆరోపణ చేశారు. తెలంగాణ నుంచి 8 మంది బిజెపి ఎంపిలు ఉన్నా.. నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్, బిజెపిని సమాజం ముందు దోషిగా బిఆర్ఎస్ నిలబెడతామన్నారు. బిఆర్ఎస్ ప్రక్షాలళన పైనా కెసిఆర్ ఫోకస్ పెట్టారు. పార్టీని సంస్థాగంతగా బలోపేతం చేసేందుకు కెసిఆర్ ప్రణాళికలు వేయనున్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ కు రానున్నారు. ఆదివారం మధ్యాహ్నం బిఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కెసిఆర్ సమరశంఖం పూరించనున్నారు. మరో ప్రజా ఉద్యమంపై కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఈ నెల 27 లేదా 28న పాలమూరు జిల్లాలో కెసిఆర్ పర్యటన చేయనున్నారు. నదీ జలాల పరిరక్షణ లక్ష్యంగా కెసిఆర్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులో 45 టిఎంసిలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందని బిఆర్ఎస్ తెలిపింది.

## శనీ, మంగళవారాల్లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన : హైదరాబాద్ సీపీ సజ్జనార్



**హైదరాబాద్: పెన్ పవర్:** ప్రతీ శని, మంగళ వారాల్లో.. సిటీ లోని కాలనీల్లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని సీపీ సజ్జనార్ అన్నారు. అవగాహన తోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చు. హైదరాబాద్ నగరంలో రోజుకు కోటి రూపాయల సైబర్ మోసం జరుగుతోంది. సైబర్ క్రైమ్స్ పెద్ద సవాల్ గా మారింది. భయాన్ని, ఆశ ను టార్గెట్ గా చేసుకుంటారు సైబర్ నేరగాళ్లు. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎలాంటి అనుమానిత కాల్స్ వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వండి.. లేదా 1930 కి కాల్ చేయండని అన్నారు.

ఏపీకే ఫైల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను టార్గెట్ చేస్తుంటారు సైబర్ నేరగాళ్లు. గిఫ్ట్ లు, కూపన్లు, వోచర్లు, ఫెస్టివల్ ఆఫర్లు అంటూ ట్రాప్ చేసేందుకు ప్రయత్నిస్తుంటారు.. అప్రమత్తంగా ఉండండని అన్నారు.

## బీజేపీలో చేరిన ఆమని

**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:** ప్రముఖ సినీ నటి, ఒకప్పటి స్టార్ హీరోయిన్ ఆమని భారతీయ జనతా పార్టీ లో అధికారికంగా చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమని బీజేపీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆమెకు పార్టీ సభ్యత్వాన్ని అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఆమనితో పాటు ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా పార్టీలో చేరారు.పార్టీలో చేరిన అనంతరం ఆమని మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల తనకున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మోదీ దేశం కోసం చేస్తున్న గొప్ప పనులకు, ఆయన పనితీరుకు ఆకర్షితురాలై తాను బీజేపీలో చేరాలని నిర?యించుకున్నట్లు తెలిపారు. భారతీయురాలిగా చెప్పుకోవడానికి నేను గర్విస్తున్నాను. మోదీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర?యం తీసుకున్నాను అని ఆమె పేర్కొన్నారు.మోదీ ప్రభుత్వం సనాతన ధర్మం మరియు భారతీయ సంస్క ృతిని కాపాడటానికి చేస్తున్న క ృషిని ఆమని కొనియాడారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో పని చేయాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా సామాజిక అంశాలపై స్పందిస్తున్న ఆమె, ఇప్పుడు రాజకీయ వేదిక ద్వారా ప్రజా సేవకు అంకితమవుతానని ప్రకటించారు. 1992లో 'జంబ లకిడి పంబ' చిత్రంతో అరంగేట్రం చేసిన ఆమని, 'శుభలగ్నం', 'శుభ సంకల్పం' వంటి చిత్రాలతో అగ్ర కథానాయికగా గుర్తింపు పొందారు. ఇటీవల ఆమె 'ఆ నలుగురు', '%వీజూా%' వంటి సినిమాల్లో సహాయ పాత్రల్లోనూ మెప్పించారు. ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో సినీ గ్లామర్ పెరుగుతున్న తరుణంలో, ఆమని రాక పార్టీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె సేవలను పార్టీ ఏ విధంగా ఉపయోగించుకుంటుందో వేచి చూడాలి.

## మీర్ పేట మర్డర్ కేసులో కొత్త ట్విస్టులు

**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:** మీర్పేట్ లో ఈఏడాది జనవరిలో జరిగిన హత్య గతంలో ఎన్నడూ లేనంతగా టెర్రర్ పుట్టించింది. హత్య కేసులలో మీర్పేట్ కుక్కర్ హత్య వేరు అనేంతలా అత్యంత దారుణంగా భార్యను చంపిన తీరు, తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ ఒక్కరూ ఉలిక్కిపడేలా చేసింది. మాజీ ఆర్మీ ఉద్యోగి పుట్టా గురుమూర్తి , తన భార్య మాధవిని పక్కా ప్లాన్ తో హత్య చేయడమేకాదు, ఏకంగా పోలీసులకు సవాలు విసిరేలా ఆధార్షాలు సైతం మాయం చేసిన తీరు క్రైమ్ కేసులు చేధించిన ఉద్దండులకే మతిపోయేలా చేసింది. ఇంతలా సంచలనం స ృష్టించిన మీర్పేట్ గురుమూర్తి కేసులో త్షాజాగా ఊహించని ట్విస్ట్ వెలుగు చూసింది.భార్యను దారుణంగా చంపడానికి భార్య, భర్తల మధ్య గొడవలు, మనస్పర్దలు, పుట్టింటికి వెళుతుందనే ఆగ్రహం, ఇలా ఇవన్నీ కారణాలని ఇప్పటి వరకూ అంతా అనుకున్నారు. కానీ వీటిని మించిన ప్రేమాయణం, మరదలితో సాగించిన అక్రమ సంబధమే కారణమనే వార్తలు తాజాగా సోషల్ మీడియాలో, కొన్ని మీడియా ఛానళ్లలో చక్కర్లు కొడుతున్నాయి.నిందితుడు పుట్టా గురుమూర్తి , తన మరదలితో గత కొంత కాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని, ఈ విషయం భార్య మాధవికి తెలియడంతో నిలదీసిందని, ఇదే విషయాన్ని ఇంట్లో

తల్లిదండ్రులతో చెప్పడంతో గురుమూర్తిని హెచ్చరించారని మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఊరు పెద్దల్లో పంచాయితీ పెట్టినా గురుమూర్తి తీరు మారలేదనే, మరదలి కోసమే భార్యను కిరాతకంగా చంపాడనే వార్తలు , వీడియో కథనాలు మీడియాలో సంచలనంగా మారాయి. ఇంట్లో ఎవరూ చెప్పినా వినకుండా మరదలితో ప్రేమాయణం కొనసాగిస్తున్న గురుమూర్తికి , ఇదే విషయంపై తరుచూ భార్య మాధవితో గొడవలు పడేవాడని, మరదలితో ప్రేమాయణం ఇంట్లో అందరికీ చెప్పి తనను అల్లరి చేస్తోందని భార్య మాధవిపై కక్ష పెంచుకుని అత్యంత దారుణంగా చంపాడనే ట్విస్ట్ పెను దుమారం రేపుతోంది.అయితే ఈ వార్తలను మీర్పేట్ పోలీసులు ఖండిస్తున్నారు. ఏడాది జనవరి నెలలో సంక్రాంతి సెలవులకు పిల్లలను బంధువుల ఇంటికి పంపి,. ఇంట్లో పిల్లలు లేని సమయంలో కావాలనే భార్య మాధవితో గొడవడి,గొంతు నులిమి ఆమె ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆధారాలు దొరకకుం డా మాయం చేసేందుకు భార్య శరీరాన్ని ముక్కలుగా కట్ చేసి , కుక్కర్ లో ఉడబె ట్టాడు.ఇలా ఎముకలను సైతం గ్రైండర్ చేసి, సమీపంలోని చెరువులో కలిపేశాడు. దుర్వాసన రాకుండా రూమ్ స్ప్రే కొట్టి, ఏం తెలియనట్లుగా సైలెంట్ అయ్యాడు.అమ్మ ఏమై య్యిందని అడుగుతున్న పిల్లలకు కట్టుకథలు చెప్పాడు. మాధవి తల్లిదండ్రులకు అనుమానం రావడంతో మీర్పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఒళ్లు గగుర్పొడిచే సీన్ బయటపడింది.

**చట్టపరంగా చర్యలు తీసుకుంటాం: SHO , మీర్పేట్ పోలీస్టేషన్**

ఎలక్ట్రానిక్ మీడియా, పాత్రికేయ, మీడియా మిత్రులకు ఓ విన్నపము ఏంటంటే.. గురుమూర్తికేసుకు సంబంధించిన విషయంలో పలు మీడియాలలో వస్తున్న కథనాలకుకు సంబంధించిన విషయం పూర్తిగా అవాస్తవమైనది. గురుమూర్తి కేసు హానరబుల్ కోర్టులో ట్రైల్ అవుతున్నది. ఈ సమయంలో ఇలాంటి అవాస్తవమైన విషయాలను ప్రచారములోకి తీసుకురావడం వల్ల బాధితురాలు కుటుంబం చాలా ఆవేదనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. దయచేసి గురుమూర్తి కేసులో తాజ్షాగా మీడియాలో వస్తున్న ప్రచారాలను నమ్మవద్దు. అలాగే మీడియాలో వాటిని వేయవద్దు. అలా తప్పుడు ప్రచారం ప్రసారం లేదా ప్రచురించడం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

## ఘట్ కేసర్ లో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**మేడ్చల్: పెన్ పవర్:** మేడ్చల్ నియోజకవర్గం ఘట్ కేసర్ లోని బంధన్ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ నియోజకవర్గానికి మంజూరు అయిన 350 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్ల 6 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఘట్కేసర్ మండలంలో 46 మందికి, మేడిపల్లిలో 110 మందికి, కీసరలో 60 మందికి, కాప్రా లో 16 మందికి మూడు చింతలపల్లి మండలంలో 32 మందికి, మేడ్చల్ మండలంలో 86 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసారు.

## ఎంజి రోడ్డులో టీపీసీసీ ధర్నా

**సికింద్రాబాద్: పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా పేరు మార్చి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా టీపీసీసీ ఆధ్వర్యంలో ఎం.జి రోడ్, సికింద్రాబాద్ గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు

### పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్: పెన్ పవర్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వీబీ – జీ – రామ్ – జీ పేరుతో బిల్లును లోక్ సభ లో మందబలం ఉందనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింంప చేసుకున్న తీరుకు,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ %వీ+% రోడ్ లోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ధర్నా ను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ?? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం . బిల్లు కేవలం పేరు మార్పు కోసం చేసింది కాదు . బి జే పి ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో పథకాలు తీసుకొస్తూ,చేసేవి మాత్రం దెయ్యాల పనులు. బి జే పి ప్రభుత్వం పథకాలలో గాంధీ, నెహ్రూ ల పేర్లు మార్చగలరేమో గానీ, ప్రజల హృదయాల్లో నుంచి వారిని వేరు చేయలేరు. ఈ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాల, స్థానిక సంస్థల హక్కులను హరించడమే బి జే పి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం . గతంలో కేంద్రం 90%,రాష్ట్రాలు 10% నిధులు భరిస్తే ఈ కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40% భరించాల్సి వస్తుంది. తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకుని పాత పథకాన్ని, మహాత్మా గాంధీ గారి పేరుతోనే కొనసాగించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుల వారితో పాటు గౌరవ మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైల దేవస్థానంలో తెల్లవారుజామున శ్రీశైలం దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వద్ద వేద పండితులు భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణ మార్గం ద్వారా ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు.మొదటగా ధ్వజస్తంభానికి నమస్కరించి శివ సంకల్పం చేశారు. అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి మహా మంగళహారతి, మంత్రపుష్పం అనంతరం పంచామృతాలతో శత రుద్రాభిషేకం, బిల్వార్చన, మల్లికా పుష్పాలతో మహా మంగళహారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకుల చేత స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం వృద్ధ మల్లికార్జున స్వామి లఘుభిషేకం, సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ త్రిశూల దర్శనం చేసుకున్నారు. తదుపరి కుమారస్వామిని దర్శించుకున్నారు.తదుపరి భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు.తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి భారత ఎన్నికల కమిషనర్ గారికి సమర్పించారు.

అనంతరం గోకులంలో గోమాత పూజను సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకున్నారు నిర్వహించినారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తిక్ ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు

## తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో డబ్బులు మీకు..

### జబ్బులు ప్రజలకా

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు దిగా లంటే ముక్కు మూసు కోవాల్సిందేనని ఇంటి పేరు కస్తూరి కానీ ఇంట్లో గబ్బిలాల కంపు అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి దుర్గాభవాని సూటిగా ప్రశ్నించారు. శనివారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో పారిశుధ్య లోపంతో అస్తవ్యస్తంగా ఉన్న బస్టాండ్ పరిసరాలను బాగు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ నాయకత్వంలో ఆర్టీసీ బస్టాండ్ లో ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి దుర్గా భవాని మాట్లాడుతూ తిరుపతి అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం అని చెప్పుకుంటున్న స్మార్ట్ సిటీ అని ప్రకటనలు చేసుకుంటూ ఉన్న తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ తీరు పేరు చూస్తే గొప్ప ఊరు చూస్తే దిబ్బా అనే అనే చందంగా ఉందని తీవ్రంగా విమర్శించారు . తిరుపతికి భక్తులు ప్రయాణికులు రోజుకు 70 వేలకు పైగా వస్తూ పోతూ ఉంటారని ఇలాంటి చోట కనీస మౌలిక వసతులైన బాత్ రూమ్ లో బాత్రూంలో నీళ్లు ఉన్న బాత్రూములు శుభ్రత లేకపోవడం భక్తులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం తీవ్రంగా తప్పుపట్టారు దీనివల్ల భక్తులకు ప్రయాణికులకు అనారోగ్యాలు వస్తే ఎవరు చూసుకుంటారని ప్రశ్నించారు బస్టాండ్లలో సరైన వసతులు కల్పించడానికి ఎందుకు బాధ్యత వహించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. బస్టాండ్ లో ఈ కంపు తీరు మారాలని ఆర్టీసీ యాజమాన్యానికి హితువు పలికారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఏ విమల సిపిఐ జిల్లా కార్యదర్శి ఈ మురళి మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యానికి భక్తులు ప్రయాణికుల ఆరోగ్యం పట్టదని డబ్బులు మీకు జబ్బులు ప్రజలకు కా అని ప్రశ్నించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లో అవసరమైనన్ని సీసీ కెమెరాలు లేకపోవడంతో భక్తులు పట్ల ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు .

## వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 66%.సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంది

### పార్టీపై అబాండాలు వేయడం మానండి



**వనపర్తి.: పెన్ పవర్:** గతంలో మీరు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.మాజీ కౌన్సిలర్ సత్యమ్మ శరవంద టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్ గంధం కృష్ణ బాబు ఈరపోగు శ్రీనివాసులు ఆర్ పి కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మొన్న జరిగినటువంటి మూడో విడతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66% కైవసం చేసుకుంది అది తట్టుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ భుజాలను తామే తరుముకుంటూ శభాష్ అనుకుంటున్నారు తమ పార్టీ ఆ విధంగా సంతృప్తి పడితే మాకు అభ్యంతరం ఏం లేదు అదేవిధంగా మీ కార్యకర్తలను మీ నాయకులను ఇలా ప్రోత్సహించుకుంటే మాకు అభ్యంతరం లేదు మీ పార్టీ బతకాలి కనుక మీరు ఆ విధంగా మాట్లాడుకుంటే మాకు అభ్యంతరం ఏం లేదు ప్రెస్ మీట్ పెట్టుకోకపోతే ఊరేగండి.మీ కార్యకర్తలను సంతృప్తి పరచడానికి ప్రెస్ మీట్ లు పెట్టుకోండి మాకీ మాభ్యంతరం లేదు కానీ కాంగ్రెస్ పార్టీ పైన అబండాలు వేసి అబద్ధాలకు మీకు డాక్టరేట్ ఇచ్చిన తక్కువే మీరు ఏదో సాధించారని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు బూటక హామీలు ఇవ్వడంలో టిఆర్ఎస్ డాక్టర్ పొందింది మేము ఇచ్చిన ఆర్ గ్యారెంటీ ల గురించి మా నాయకులు ప్రతి వేదిక పైన చెబుతున్నారు మీరు అది గమనిస్తా లేరు కెసిఆర్ కంటి వెలుగు అద్దాలు పెట్టుకుని తిరిగే మీరు ఆ అద్దాలు తొలగిస్తే మేము ఏం చేస్తున్నామనేది కనిపిస్తాది ఆరు గ్యారెంటీలలో రైతు రుణమాఫీ 200 ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కెసిఆర్ కుటుంబం తినే సన్న బియ్యం పేద ప్రజలకు అందిస్తున్నాము ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నాము కెసిఆర్ కంటి వెలుగు అద్దాలను తొలగించి చూస్తే అన్ని కనిపిస్తాయి మా నాయకుడు ఇవ్వని గ్యారంటీలు కూడా ప్రతి వేదిక పైన చెబుతున్నాడు మహిళలకు 2500 వృద్ధాప్య పెన్షన్లు పెంచవలసి ఉందని అదేవిధంగా తులం బంగారు ఇంకా ఇవ్వనివి ప్రజా వేదికల్లో మా వనపర్తి శాసనసభ్యులు ప్రదేపదే చెబుతున్నాడు అది అతి త్వరలోనే మా ప్రభుత్వం నెరవేరుస్తుంది మీరు గతంలో పార్లమెంటులో 1200 మంది ఉద్యమకారులు బని దానం చేసుకున్నారని పవిత్రమైన పార్లమెంటులో చెప్పారు

మీరు ఎంతమంది అమరులకు మీరు చెప్పిన పథకాన్ని అందించారు 1200 మంది అని చెప్పి కేవలం 420 మందికి మాత్రమే లబ్ధి చేకూర్చారు మిగతా 800 మంది ఎక్కడికి పోయారు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీరు కేసీఆర్ ఇచ్చిన హామీలు కొన్ని వందల హామీలు ఉన్నాయి అందులో 10 సంవత్సరాలలో 10% కూడా పూర్తి కాలేదు.అరే కృష్ణ నాయక్ నీవు గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని రేవంత్ అన్న ఇంటి దగ్గరికి వెళ్లి అక్కడ కూర్చొని డబ్బులు డిమాండ్ చేసింది నిజం కాదా ఆరోజు కాంగ్రెస్ నాయకుడితో జనాలను తీసుకురావడానికి డబ్బులు ఖర్చయితావని మా కాంగ్రెస్ నాయకులతో డబ్బులు తీసుకెళ్లింది నిజం కాదా నీవు నీతులు చెప్తున్నావా డబ్బుకు ఎంతకైనా దిగజారే మనస్తత్వం నీది.నీవు ఉన్నది టిఆర్ఎస్ పార్టీలో మా పార్టీలో ఉండే సీనియర్ నాయకుడు నీతో ఎందుకు రంకు కొనసాగిస్తున్నావు నీకు సిగ్గు శరం లజ్జ ఒకటైన వీటిలో ఏ ఒక్కటైనా నీకు ఉందా నీలాంటి వెధవ నాయకులు గుట్టను చూసి మొరుగుతే గుట్ట కదలదు గుట్టకు ఏం కాదు కుక్కకు గుద దిగుతది.అయ్యా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీవు గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్నావు ఆనాడు నీవు పారిశుద్ధ్య కార్మికులకు మూడు నాలుగు నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చే వాడివి ఆ విషయం ఒకసారి నీవు గుర్తించుకో నీకు నీతులు వల్లించడం తప్ప నీతులు పాటించడం నీకు రాదు నిన్ను నమ్మి మీ నాయకుడు జిల్లా అధ్యక్షుడు పదవి మున్సిపల్ చైర్మన్ పదవి నీకు ఇస్తే నీవు అధ్యక్షునిగా ఉన్న నాలుగు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ తన ఉనికి కోల్పోయిన నైతిక బాధ్యత వహించని నీవు నీతులు వల్లిస్తున్నావు నిన్ను నమ్మి మీ నాయకుడు నీకు ఎన్నికల బాధ్యతలు ఇస్తే నీకు ఇచ్చిన మద్యం కాటన్లు ఇతరులకు అమ్ముకునేది నిజం కాదా ఆ విషయం తెలిసి మీ నాయకుడు మీ చైర్మన్ పదవికి వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయించింది నిజం కాదా వనపర్తి మున్సిపాలిటీలో నీ అవినీతి ఎంత గొప్పది అంటే మున్సిపల్ పార్క్ స్థలం కూడా కబ్జా చేసి ఇల్లు కట్టింది నిజం కాదా పారిశుద్ధ కార్మికురాలిగా మీ చెల్లెలు పేరు పెట్టి ఆమె జీతాన్ని కాల్ చేసింది నిజం కాదా పేదవాళ్లతో రాజీవ్ చౌక్ లో డబ్బాలు వేయిస్తానని వీధి వ్యాపారులతో ఒక మనిషికి 50 వేల రూపాయలు తీసుకొని కాల్ చేసింది నిజం కాదా ఒక ఫంక్షన్ హాల్ యజమానితో 24 లక్షల రూపాయలు పర్మిషన్ పేరిట తీసుకొని ఆన్లైన్లో డమ్మీ ఎంట్రీ చూయించి మొత్తం రూపాయలు కాల్ చేసింది నిజం కాదా నీ బాగోతం నీ వైస్ చైర్మన్ బాగోతం ఎంత గొప్పది అంటే ఆఖరికి కుక్కల పేరు మీనా పందుల పేరు మీద చికెన్ వ్యర్థ పదార్థాల పైన మీరు తిన్న చికెన్ వేస్ట్ డబ్బులు కుక్కలు మరియు పందులు చికెన్ వేస్ట్ కంటే మీ జీవితాలు వేస్టు.మీరు మున్సిపాలిలో చేసిన అవినీతి వనపర్తి మున్సిపాలిటీలో ఏ గోడ నైనా అడుగుతే చెబుతుంది మరోసారి చెబుతున్న మీ బతుకులు కుక్కల కన్నా పందుల కన్నా చికెన్ వేస్టేజ్ కన్నా మీ బతుకులు వేస్ట్. దమ్ముంటే మా ఎమ్మెల్యే మెగా రెడ్డి గతంలోనే అభివృద్ధి పైన శ్వేత పత్రం విడుదల చేసి మిమ్మల్ని మీ నాయకులని చర్చలకు రమ్మని పిలచడం జరిగింది అయినా మీరు చర్చకు రాకుండా తోక ముడిచారు ఇప్పటికైనా మీకు దమ్ముంటే రాజీవ్ కి వస్తారా రాజా బంగ్లా ముందరికి వస్తారా మీరే చెప్పండి మీ మాజీ మంత్రి ని తీసుకువచ్చి శ్వేతా ప్రజల ముందు శ్వేత పత్రం విడుదల చేద్దాం 10 సంవత్సరాల మీ చేసిన అభివృద్ధి పైన మా ఎమ్మెల్యే మెగా రెడ్డి చేసిన రెండేళ్ల అభివృద్ధి పైన చర్చకు సిద్ధంగా ఉన్నారా.

## ఉపాధిహామీ చట్టసవరణ బిల్లు రద్దు చేయాలి

**దేవనకొండ డిసెంబర్ 20 పెన్ పవర్:** ఉపాధి హామీ పథకం నిర్వీర్యనికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనిని ఐక్యంగా పోరాటాల ద్వారా ఎదుర్కొంటామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ పేర్కొన్నారు... ఉపాధి హామీ పథకం చట్ట సవరణ బిల్లు ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన లో భాగంగా సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేవనకొండ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రామ్ జి గా పేరు మార్పు చేయడానికి పార్లమెంటులో ఆమోదం పెట్టడం దారుణం అన్నారు, ఉపాధి జీవించే హక్కులో భాగమని గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు 2005లో వామ పక్ష పార్టీ లు ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వం ఆనాడు చట్టం చేయడం జరిగిందని, వీటి మూలంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లకుండా తామున్న గ్రామంలోనే ఉపాధి పనులు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని అటువంటి చట్టాన్ని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు ,ఇప్పటివరకు కేంద్రం 90% నిధులు ఇస్తుండగా దానిని 60 శాతానికి కుదించిందని మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపిందని దీనివల్ల రాష్ట్రాలు భరించలేక ఉపాధి కల్పన నీరుగారే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు, భారతదేశానికి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి వైఖరి వెల్లడైందన్నారు, రాష్ట్రంలోని టిడిపి జనసేన వైఎస్ఆర్సిపి పార్టీలకు చెందిన ఎంపీలు చట్ట సవరణకు ఆమోదం తెలపడం పేదలకు ద్రోహం చేయడం తప్ప మరోటి కాదన్నారు, ఉపాధి పనుల్లో యంత్రాల ప్రవేశాన్ని కల్పించడం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం తప్ప మరోటి కాదన్నారు ఉపాధి హామీ చట్ట సవరణ వెంటనే విస్తరించకపోతే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఉపాధి హామీ చట్ట సవరణను ఉపసంహరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని పేర్కొన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రామ్ జి గా పేరు మార్పు చేయడానికి పార్లమెంటులో ఆమోదం పెట్టడం దారుణం అన్నారు, ఉపాధి జీవించే హక్కులో భాగమని గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు 2005లో వామ పక్ష పార్టీ లు ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వం ఆనాడు చట్టం చేయడం జరిగిందని, వీటి మూలంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లకుండా తామున్న గ్రామంలోనే ఉపాధి పనులు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని అటువంటి చట్టాన్ని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు ,ఇప్పటివరకు కేంద్రం 90% నిధులు ఇస్తుండగా దానిని 60 శాతానికి కుదించిందని మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపిందని దీనివల్ల రాష్ట్రాలు భరించలేక ఉపాధి కల్పన నీరుగారే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు, భారతదేశానికి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి వైఖరి వెల్లడైందన్నారు, రాష్ట్రంలోని టిడిపి జనసేన పార్టీకి చెందిన ఎంపీలు చట్ట సవరణకు ఆమోదం తెలపడం పేదలకు ద్రోహం చేయడం తప్ప మరోటి కాదన్నారు, ఉపాధి పనుల్లో యంత్రాల ప్రవేశాన్ని కల్పించడం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం తప్ప మరోటి కాదన్నారు ఉపాధి హామీ చట్ట సవరణ వెంటనే విస్తరించకపోతే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగడు అశోక్ రైతు సంఘం మండల కార్యదర్శి సూరి, సీనియర్ నాయకులు యూసుఫ్ భాషా, బజారి ,కె.పి రాముడు, గాజుల శ్రీనివాసులు డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు, కె.వి నాగేంద్ర, సుధాకర్, రవీంద్ర, వీరేంద్ర, నాయుడు, జిఎన్ఆర్ నాగేంద్ర, అనిల్ కుమార్ ,లక్ష్మి రెడ్డి, ఏలియా, రంగస్వామి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## బేల్ ట్రీ హోటల్స్ కిచెన్ సెక్షన్ ను ప్రారంభించిన 'కుంభమేళా' ఫేమ్ మోనాలిసా



**హైదరాబాద్: పెన్ పవర్:** నగరంలోని ప్రముఖ ఆతిథ్య రంగ సంస్థ 'బేల్ ట్రీ హోటల్' తన సేవలను మరింత విస్తరిస్తూ, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన నూతన కిచెన్ విభాగాన్ని ఘనంగా ప్రముఖ సినీ నటి, 'కుంభమేళా' ఫేమ్ మోనాలిసా శనివారం ఉదయం ప్రారంభించారు.హోటల్ యాజమాన్యం మరియు సిబ్బంది మోనాలిసాకు ఘనస్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె కిచెన్ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హోటల్ పరిసర ప్రాంతాలు అభిమానుల కోలాహలంతో కిక్కిరిసిపోయాయి.

కిచెన్‌ను ప్రారంభించిన అనంతరం మోనాలిసా మాట్లాడుతూ.. "బేల్ ట్రీ హోటల్ కిచెన్ విభాగం చాలా శుభ్రంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండటం సంతోషంగా ఉంది. ఆహార ప్రియులకు ఇక్కడ అద్భుతమైన రుచులు అందుతాయని నాకు నమ్మకం ఉంది. ముఖ్యంగా ఇక్కడి వాతావరణం, ఆతిథ్యం చాలా బాగున్నాయి" అని కొనియాడారు. స్వయంగా కొన్ని వంటకాలను పరిశీలించిన ఆమె స్వయంగా కిచెన్ లో కాఫీ కూడా తయారుచేసి అందరిని ఆశ్చర్యపరిచారు అక్కడ చేయబోయే వంటకాల గురించి మాట్లాడుతూ షెఫ్‌ల నైపుణ్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా.. బేల్ ట్రీ హోటల్స్ అధినేత రాజారెడ్డి హోటల్స్ పేరు వెనుక ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యం, పరమశివునిపై తనకున్న భక్తి గురించి ఆసక్తికర విశేషాలు వెల్లడించారు."మేము మా హోటల్‌కు 'బేల్ ట్రీ' అని పేరు పెట్టడానికి ప్రధాన కారణం శివుడు. బేల్ ట్రీ అంటే తెలుగులో బిల్వ వృక్షం. బిల్వ పత్రం అంటే ఆ పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. 'త్రిదళం త్రిగుణాకారం' అంటూ మనం పూజించే ఆ బిల్వ దళాల చెట్టు పేరునే మా సంస్థకు పెట్టుకోవడం మాకు గర్వకారణం. శివుడు అన్నదాత కూడా. కాశీ అన్నపూర్ణేశ్వరి సమేతుడైన ఆ విశ్వేశ్వరుడి ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకుంటున్నాము. మా హోటల్స్ కు వచ్చే ప్రతి కస్టమర్‌కు మేము అందించే భోజనం ఒక ప్రసాదం లాంటిదని, అది వారికి పూర్తి తృప్తిని ఇవ్వాలని మేము ఆశిస్తున్నాము. ఆ తృప్తిని ఇచ్చే శక్తి ఆ భోలేనాథుడిదే అని నేను నమ్ముతాను. వ్యాపార పరంగా ఎన్నో పేర్లు ఉన్నప్పటికీ, ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత ఉన్న బిల్వ వృక్షం పేరును ఎంచుకోవడం వెనుక ఒక పాజిటివ్ వైబ్రేషన్ ఉంది. ఈ పేరు విన్నప్పుడల్లా ఆ శివయ్య గుర్తుకు వస్తారు. హోటల్‌కు వచ్చే వారికి కూడా ఆ ప్రశాంతత, పవిత్రత అందాలనేది మా సంకల్పం. ఏ పని మొదలుపెట్టినా ఆ మహాశివుడి అనుమతి, ఆశీస్సులు ఉండాలి. అందుకే ఈ రోజు ఈ కిచెన్ విభాగాన్ని ప్రారంభించే సమయంలో కూడా మేము ఆయన్నే స్మరించుకున్నాము. శివుడికి ప్రియమైన ఈ 'బేల్ ట్రీ' పేరుతో మేము అందిస్తున్న ఈ సేవలు అందరికీ చేరువవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని చెప్పారు. రాజారెడ్డి మాటల్లో శివుడి పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసం, తన వ్యాపారాన్ని కేవలం లాభాపేక్షతో కాకుండా ఒక ఆధ్యాత్మిక భావనతో జోడించి నిర్వహిస్తున్న తీరు అక్కడి వారిని ఎంతో ఆకట్టుకుంది.బేల్ ట్రీ హోటల్స్ మరో యజమాని బాపిరెడ్డి మాట్లాడుతూ, కస్టమర్ల ఆరోగ్యానికి, రుచికి పెద్దపీట వేస్తూ ఈ కొత్త కిచెన్‌ను డిజైన్ చేసినట్లు తెలిపారు. అత్యాధునిక పరికరాలతో వంటగదిని పూర్తిగా శానిటైజ్డ్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ తో పాటు కాంటినెంటల్ వంటకాలను అందించడానికి ప్రత్యేక షెఫ్‌లను నియమించారు. తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులతో ఇంటి రుచిని తలపించేలా వంటలు సిద్ధం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

మోనాలిసాను చూసేందుకు వచ్చినవారిని తనదైన శైలిలో నవ్వుతూ, అందరికీ అభివాదం చేస్తూ ఆమె అందరినీ ఆకట్టుకున్నారు. కొంతమంది అభిమానులతో సెల్ఫీలు దిగి వారిని ఖుషీ చేశారు. నటి మోనాలిసా రాకతో బేల్ ట్రీ హోటల్స్ కిచెన్ ప్రారంభోత్సవం అట్టహాసంగా ముగిసింది. నాణ్యమైన ఆహారం, అద్భుతమైన రుచులతో ఈ హోటల్స్ అతి త్వరలోనే నగరంలో హాట్ ఫేవరెట్‌గా మారుతుందని అందరు ఆకాంక్షించారు.

# సర్వే ఆఫ్ ఇండియా సాయంతో హైడ్రా



**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:** హైదరాబాద్ పాతబస్తీలో అక్రమార్కుల చెరలో ఉన్న సుమారు రూ. 400 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. సర్వే నంబర్ 28లోని మొత్తం 9.11 ఎకరాల్లో.. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న రెండు ఎకరాలను వదిలేసి, మిగిలిన ఏడు ఎకరాల ఖాళీ స్థలాన్ని కాపాడారు. వాస్తవానికి ఇది ఒక చెరువు అని, కబ్జాదారులు దీనిని మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చేందుకు ప్రయత్నించారని అధికారులు గుర్తించారు. పోలీసుల సమక్షంలో అక్రమ ప్రహారీలను కూల్చివేసి.. ప్రభుత్వ బోర్డులు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తాజాగా పాతబస్తీలో ఒక సంచలన విజయాన్ని నమోదు చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న దాదాపు ఏడు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. ప్రజా ఆస్తులను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఈ చర్య ద్వారా ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. పాతబస్తీలోని సర్వే నంబర్ 28లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని బహిరంగ మార్కెట్ విలువ సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో హైడ్రా సిబ్బంది అక్కడికి చేరుకుని.. అక్రమంగా నిర్మించిన భారీ ప్రహారీ గోడలను నేలమట్టం చేశారు. స్వాధీనం చేసుకున్న ఏడు ఎకరాల భూమి చుట్టూ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా.. ఇది ప్రభుత్వ భూమి అని తెలిపే హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. అదే సర్వే నంబర్‌లోని సుమారు రెండు ఎకరాల్లో ఇప్పటికే పేదలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. అయితే.. నివాసాల జోలికి వెళ్లకుండా కేవలం ఖాళీగా ఉన్న కబ్జా భూమిని మాత్రమే హైడ్రా స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ ఆపరేషన్ చేపట్టే ముందు అధికారులు పక్కా ఆధారాలను సేకరించారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లను పరిశీలించగా.. గతంలో అక్కడ ఒక పెద్ద చెరువు ఉన్నట్లు స్పష్టంగా తేలింది. కబ్జాదారులు ఆ చెరువును మట్టితో పూడ్చివేసి, ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నించారు. గతంలో కోర్టు వీరికి ఒక కోటి రూపాయల భారీ జరిమానా విధించినప్పటికీ.. కబ్జాదారుల తీరులో మార్పు రాకపోవడంతో హైడ్రా నేరుగా రంగంలోకి దిగింది. హైడ్రా చేపట్టిన ఈ చర్యపై స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కుమ్మరి వాడి పీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్రమంగా పూడ్చివేసిన నాలాలు, కుంటలను పునరుద్ధరిస్తే.. వర్షాకాలంలో తమ ప్రాంతానికి వరద ముప్పు తప్పుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే అక్రమార్కులపై కేసులు కూడా నమోదయ్యాయి. ప్రభుత్వ భూములను కాపాడటం వల్ల భవిష్యత్తు తరాలకు పర్యావరణ సమతుల్యత దక్కుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# వనపర్తి కాంగ్రెస్ లో 3 ముక్కలాట



**వరంగల్, డిసెంబర్ 20, పెన్ పవర్:** సిట్టింగ్ ఎమ్మెల్యే, క్యాబినెట్ ర్యాంకు పదవి ఉన్న సీనియన్ లీడర్. ఈ ఇద్దరి మధ్యే కోల్డ్‌వార్ నడుస్తుంటే..కార్పొరేషన్ ఛైర్మన్ పైగా..డీసీసీ పదవితో మరో లీడర్ ఎంటర్ అయ్యారు. ఈ ముగ్గురిది ఒకే నియోజకవర్గం. పైగా అధికార కాంగ్రెస్ పార్టీ. ఇంకే ముంది వర్గపోరు ఎలా ఉంటుందో అర్థమయ్యే ఉంటుంది. అవును వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో గ్రూప్ పాలిటిక్స్ పీక్ లెవల్‌కు చేరాయి. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి మధ్య ఉప్పు-నిప్పులా వ్యవహారం నడుస్తోంది. వీరిద్దరి మధ్య మొదటి నుంచి కూడా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. వీరిద్దరికి తోడు ఇప్పుడు మరో నేత ఎంట్రీ ఇవ్వడంతో వనపర్తి కాంగ్రెస్ పాలిటిక్స్ మరింత రంజుగా మారాయి. ఇప్పటికే ఇద్దరు కీలక నేతల మధ్య నిత్యం ఓ యుద్ధం నడుస్తుండగా..కాంగ్రెస్ పార్టీ నిర్ణయంతో మరో వర్గం తయారైనట్లు అయిందట. లేటెస్ట్‌గా ప్రకటించిన డీసీసీల జాబితాలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనరెడ్డికి వనపర్తి జిల్లా డీసీసీ పగ్గాలు కట్టబెట్టారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన శివసేనరెడ్డి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి టికెట్ కూడా ఆశించారు. ఇప్పుడు శివసేన ఎంట్రీతో వనపర్తి కాంగ్రెస్ రాజకీయం రంజుగా మారిందిపంచాయతీ పోరు నేతల మధ్య వర్గపోరును మరోసారి బట్టబయలు చేసింది. గ్రూప్ వార్ కారణంగా పంచాయతీ పోరులో వనపర్తి కాంగ్రెస్ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయిందట. నియోజకవర్గంలో మొత్తం 140 గ్రామ పంచాయతీలు ఉండగా..కాంగ్రెస్ సానుభూతిపరులు 85 చోట్ల గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 51 చోట్ల గెలుపొందారు. దీంతో నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చినట్లు అయింది. పంచాయతీ రిజల్ట్స్ ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి గరం గరం అవుతున్నారట. ఎప్పుడూ సౌమ్యంగా.. నెమ్మదస్తుడిగా ఉండే మేఘారెడ్డి..ఆగ్రహంతో ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదటి, రెండో విడతల్లో రిజల్ట్ సరిగా రాకపోయేసరికి మూడో విడత ప్రచారంలో భాగంగా ప్రత్యర్థి పార్టీలపై అటాకింగ్ కామెంట్స్ చేశారు. తాను మద్దతిచ్చిన వారు కాకుండా ఇతరులు ఎవరు గెలిచినా..తన ఆఫీస్ గేట్ బయటే మెడపట్టి గెంటేస్తా.. గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వనని ప్రకటించారు మేఘారెడ్డి. కట్ చేస్తే ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడుతూ..చిన్నారెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే మేఘారెడ్డి. 15 నుంచి 20 గ్రామాల్లో చిన్నారెడ్డి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి కాకుండా ప్రత్యర్థికి చిన్నారెడ్డి సపోర్టు చేసినట్లుగా తన దగ్గరఆధారాలున్నాయని చెప్పుకొచ్చారు. వనపర్తి కాంగ్రెస్‌లో మూడు ముక్కలాట క్యాడర్‌కు హెడెక్‌గా మారిందట. నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నేతలు..కీలక పదవుల్లో ఉండటంతో..క్యాడర్, లీడర్లు మూడు గ్రూపులుగా విడిపోయారట. ఏ లీడర్ వెంట నడవాలో..ఎవరి దగ్గరికి వెళ్తే ఏ నేతకు కోపం వస్తుందోనని మధన పడుతున్నారట కార్యకర్తలు. ఎమ్మెల్యే మేఘారెడ్డి, సీనియర్ నేత చిన్నారెడ్డి వర్గంగా కాంగ్రెస్ రెండుగా చీలిపోగా..ఇప్పుడు శివసేనరెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో కథ గమ్మత్తుగా మారిందంటున్నారు. రానున్న రోజుల్లో డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న శివసేనరెడ్డి కూడా తన వర్గాన్ని బలంగా ప్రోత్సహించడం స్టార్ట్ చేస్తే..వనపర్తి కాంగ్రెస్ రాజకీయం..మరింత రచ్చకెక్కడం ఖాయమంటున్నారు కార్యకర్తలు. పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని వనపర్తి హస్తంలో గ్రూప్ పాలిటిక్స్‌కు చెక్ పెట్టాలని కోరుతున్నారు. అధిష్టానం ఏం చేయబోతోందో చూడాలి మరి.

# పాత వస్తువుల పునర్వినియోగంతో పర్యావరణ పరిరక్షణ





**హైదరాబాద్ పెన్ పవర్:** నిత్యావసర వస్తువుల పునర్ వినియోగంతో పర్యావరణ పరిరక్షణ మరింత ఊతం ఇస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారి ఆర్ ఆర్ ఆర్ ( రీసైకిల్, రీయూజ్, రెడ్యూస్) ను నగరంలోని అన్ని అపార్ట్మెంట్ లలో అమలు చేయనున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్రాలో భాగంగా ఉపాధ్యాయ నగర్ లోని శ్రీచక్ర అపార్ట్మెంట్ లో డ్రాప్ బాక్స్ ను, వ్యర్థాలను సేకరించే వాహనాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్. మౌర్య, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత, నారాయణ, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం చైర్మన్ రుద్రకోటి సదాశివం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపార్ట్మెంట్ లలో పాత బట్టలు, చెప్పులు, పుస్తకాలు ఎక్కువగా పోగవుతున్నాయని చెప్పారు. వీటిని కలెక్ట్ చేసేందుకు ప్రతి అపార్ట్మెంట్ వద్ద డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డ్రాప్ బాక్స్ నుంచి కలెక్ట్ చేసిన పాత వస్తువులను అనాథ, వృద్ధాశ్రమాలకు, మురికివాడల్లో నివసించే ప్రజలకు వాటిని అందించి పునర్ వినియోగంకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. ట్రిపుల్ ఆర్ వల్ల దీర్ఘకాలంలో పర్యావరణ పరిరక్షణ కు ఎంతో దోహదం చేస్తుందని ఆయన చెప్పారు. సూర్య ఘర్ సోలార్ ను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. రాష్ట ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి నుండి ప్రతి మూడవ శనివారం ప్రత్యేక థీమ్ తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారం ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్ అనే నినాదంతో కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. మన ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సరైన పద్దతిలో పునర్ వినియోగంలోకి తేవడమే దీని అర్థం అని తెలిపారు. నగరంలో సేకరించిన తడి, పొడి చెత్తను ఉపయోగకరమైనవి గా మార్చేందుకు తూకివాకం వద్ద ప్లాంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పొడిచెత్త లో మనం వాడే ప్లాస్టిక్ బాటిల్స్ వేరు చేసి సిమెంట్ ఫ్యాక్టరీ లకు పంపడం జరుగుతుందని తెలిపారు. తడి చెత్త నుండి ఆర్గానిక్ ఎరువులు, బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలా చెత్త నిర్వహణ చేస్తున్నామని, మీరందరూ కూడా ఒకసారి ఈ ప్లాంట్ ను చూడాలని తెలిపారు. శ్రీ చక్ర అపార్ట్మెంట్ లో ఎక్కువ మంది నివాసాలు ఉన్నారని, మీరందరూ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. వ్యర్థాలను కాలువల్లో వేయడం వలన చెత్త పేరుకు పోయి మురికినీరు ఎక్కడికక్కడ ఆగిపోయి, అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. కావున వ్యర్థాలను మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బంది ఇస్తే వ్యర్థాలను వినియోగంలోనికి తెస్తామని తెలిపారు. అలాగే మీకు ఉపయోగపడని దుస్తులు, పుస్తకాలు, వస్తువులు వంటి వాటిని ట్రిపుల్ ఆర్ సెంటర్ లో ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ ఆదా చేయడం వంటి వాటిని కూడా చేయడం వలన పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, ప్రజాప్రతినిధులు, అపార్ట్మెంట్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం...

## ఈ నెల 21 న జాతీయ లోక్ అదాలత్

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం

## కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి

## జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్: పెన్ పవర్:** శనివారం, ఆదివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చున్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# సచివాలయంలో జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం నాడు సచివాలయంలో జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్ , ఎంజేపి సెక్రటరీ సైదులు , జిల్లా కలెక్టర్ లు , జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ,జేటీసి లు , డీటీసీ లు,నేషనల్ రోడ్స్ అథారిటీ అధికారులు ,ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. జనవరి లో జరిగే రోడ్ సేఫ్టీ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు పై చర్చ జరిగింది. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్ సేఫ్టీ మాసంలో విద్యార్థులను , ఉద్యోగులను, వివిధ సంస్థలను భాగస్వామ్యం చేసేలా వారికి అవగాహన సదస్సు లు తదితర అంశాల పై చర్చించామని మంత్రి అన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి: పెన్ పవర్:** పూరిశెట్టి సురేష్ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు. శనివారం రోజు మధ్యాహ్నంవనపర్తి జిల్లా, కలెక్టర్ ఛాంబర్ లో శ్రీ వాసవి సేవా సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మల్టీ కలర్ లో మంచిగా ముద్రించినందుకు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి చేపట్టే కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని వారు చేసే సేవా కార్యక్రమాల్లో నేను కూడా పాలుపంచుకుంటానని నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు భానూరు నాగేంద్రం మారం బాలీశ్వరయ్య పూరి బాలరాజు స్వామి నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలని ప్రధాని నరేంద్ర మోదీ

**హైదరాబాద్ పెన్ పవర్:** జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బెంగాల్‌లో ఆయన పర్యటించారు. పశ్చిమ బెంగాల్‌లోని తాహేర్‌పూర్‌కు వెళ్లారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ ల్యాండింగ్ సాధ్యం కాలేదు. కొంతసేపు హెలిప్యాడ్‌పై చక్కర్లు కొట్టి కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకుంది. ప్రధాని విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛటర్జీకి నివాళులర్పించారు. వందేమాతరం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. జీఎస్టీ బెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ప్రజలకు గొప్ప ఉపశమనం ఇచ్చిందని, దుర్గాపూజ, ఇతర పండుగల సమయంలో దేశవ్యాప్తంగా ప్రజల చాలా ప్రయోజనం పొందారన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ నుంచి రక్షణ లభిస్తోందని ఆరోపించారు. గంగానది బీహార్ మీదుగా బెంగాల్‌కు ప్రవహిస్తుందని, బీహార్ బెంగాల్‌కు మార్గం చూపిందని పేర్కొన్నారు. బెంగాల్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే టీఎంసీ వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు. నదియా జిల్లాలోని జాతీయ రహదారి-34లోని బర్జగులి-కృష్ణానగర్ సెక్షన్‌కు చెందిన 66.7 కిలోమీటర్ల పొడవైన నాలుగు వరుసల రహదారిని ప్రారంభించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్-బర్జగులి సెక్షన్‌కు చెందిన 17.6 కిలోమీటర్ల పొడవైన నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# బాన్సువాడలో దొంగ నోట్ల కలకలం

**నిజామాబాద్ పెన్ పవర్:** బాన్సువాడలో దొంగ నోట్లు కలకలం రేపాయి. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి 500 రూపాయల దొంగ నోట్లు పంచినట్లు గుర్తించారు. నిజామాబాద్ జిల్లా, వర్ని మండలం, జలాల్ పూర్లో ఘటన జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థి జోరుగా దొంగ నోట్లు పంపిణీ చేసాడు. ఆ నోట్లతో ఒక రైతు కెనరా బ్యాంకులో క్రాప్ లోన్ వడ్డీ చెల్లించేందుకు వెళ్లాడు. అవి దొంగ నోట్లుగా గుర్తించిన బ్యాంక్ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చయారు. పోలీసులు రైతును పట్టుకొని విచారించగా భాగోతం బయటపడింది. అయితే సర్పంచ్ ఎన్నికల్లో సదరు కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం గమనార్హం. సదరు అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు కావడంతో ఈ విషయం బైటికి పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు

## మంత్రుల తీరుపై ఎమ్మెల్యేల అసంతృప్తి!

**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. కానీ, పార్టీ నేతల్లో మాత్రం మార్పు రావడం లేదు. సొంత పార్టీ నేతలపైనే ఫిర్యాదులు చేయడం హస్తం పార్టీలో కామనే. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నేతలు పద్ధతి మార్చుకోవడం లేదు. తాజాగా సొంత మంత్రుల తీరుపైనే ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు.నియోజకవర్గ సమస్యలు చర్చించడానికి కలవడానికి వెళ్తే అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. గంటల తరబడి కూర్చోబెట్టి, కలిసినా పొడిగా స్పందించి అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు జిల్లా మంత్రుల అహంకారంపై ఆందోళన చెందుతున్నారు. ఫోన్ చేసినా స్పందించడం లేదని, కలవడానికి వెళితే సమయం ఇవ్వడం లేదని బాధపడుతున్నారు. తరచూ ఇలాగే చేస్తున్నారని, కావాలని చేస్తున్నట్లు ఉందని పేర్కొంటున్నారు. ఇలాంటి మంత్రుల కారణంగా పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అంటున్నారు. అందుకే ముఖ్యమంత్రి, అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుత జిల్లా మంత్రుల తీరుతో విసిగిపోతున్నామని, పార్టీ క్యాడర్‌లోనూ నైరాష్యం నెలకొందని బాధపడుతున్నారు. మంత్రి అండగా ఉంటే కార్యడర్ దేనికైనా సిద్ధంగా ఉంటుందని, కార్యకర్తల కారణంగానే ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ గెలిచిన తర్వాత పదవి రావడంతో కళ్లు నెత్తికెక్కినట్లు వ్యవహరిస్తున్నారు అని హస్తం నేతలు గుసగుసలాడుతున్నారు. పార్టీలో ఐక్యత కోల్పోకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రుల వ్యవహారం మారాలని కోరారు. ఈ అంతర్గత గొడవ ప్రభుత్వంలో మార్పులకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా.ఆ మంత్రులు మాకొద్దు.. వెంటనే మార్చండిమంత్రులపై సీఎంకి, అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులుకలిసేందుకు వెళితే అవహేళనగా మాట్లాడుతున్నారని ఆవేదనమా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి వెళితే ఆ ముగ్గురు మంత్రులు రిసీవ్ చేసుకునే విధానం

## ఫ్యూర్ జోన్‌లో మిడిల్ క్లాస్ కాలనీలు

**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:** హైదరాబాద్ విశ్వనగరంగా గుర్తింపు పొందింది. దీనిని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టింది. ఇదే సమయంలో క్యూర్, ఫ్యూర్, రేర్ఈ పేరుతో రాష్ట్రాన్ని మూడు భాగాలు విభజించింది. ఈ నేపథ్యంలో హైదరాద్‌లో సొంత ఇళ్లు కొనడం భారంగా మారింది. హైదరాబాద్ చుట్టుపక్కల భూమి ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం 'అఫర్డబుల్ హౌసింగ్' విధానాన్ని ప్రవేశపెట్టింది. గృహ నిర్మాణ శాఖ మంత్రి పి. శ్రీనివాసరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. 'తెలంగాణ%-%2047 విజన్' లక్ష్యాల్లో భాగంగా, మూడు ఆర్థిక జోన్‌లకు సంబంధించి సమగ్ర గృహ నిర్మాణ ప్రణాళికను అమలు చేస్తారు.ఓఆర్ఆర్(ఔటర్ రింగ్ రోడ్), రాబోయే ట్రిపుల్ ఆర్(రీజనల్ రింగ్ రోడ్) మధ్య ఉన్న (పెరీ%-%అర్బన్) ప్రాంతాలపై ప్రభుత్వం ప్రధాన దృష్టి పెట్టింది. ఆదాయ స్థాయిపై ఆధారపడకుండా అందరికీ అందుబాటులో ఉండేలా, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)తరహాలో పెద్ద ఎత్తున కొత్త కాలనీలను నిర్మించనున్నారు. ఈ కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, పార్కులు, పాఠశాలలు వంటి పూర్తి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.ఈ విధానం మధ్యతరగతి, సామాన్య ప్రజలకు చవక్కు ధరలో నాణ్యమైన ఇళ్లు అందించడమే లక్ష్యం. హైదరాబాద్‌లోని కేంద్రీకృత పట్టణీకరణకు బదులు, పరివర్తన ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహిస్తూ సమతుల్య పెరుగుదల సాధిస్తుంది. పెరిగే జనాభానికి సరిపడా సురక్షిత గృహాలు కల్పిస్తూ, భవిష్యత్ తరాల అవసరాలను దూరదృష్టితో తీర్చనున్నారు.ఈ చర్యలు హైదరాబాద్ పరిధిలో భూసేకరణ ఒత్తిడిని తగ్గించి, దూర ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుతాయి. గృహ నిర్మాణ రంగానికి కొత్త ఊపు దొరకడంతో ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. మొత్తంగా, ఈ విధానం రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధికి మైలురాయిగా మారనుంది.

## మార్చి వరకు ఎన్నికలలే...

**వరంగల్, డిసెంబర్ 20, పెన్ పవర్:** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది. వీలుంటే వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అదే ఊపులో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయంతో ఉంది. ఈ మేరకు త్వరలోనే ఎన్నికల కమిషన్ కు లేఖ రాసే అవకాశముంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయనుంది. త్వరలో జరగనున్న మంత్రి వర్గ సమావేశంలో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులుండవు. కానీ అదే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గుర్తులుంటాయి. అందులో స్పష్టంగా ఎవరికి ఎన్ని స్థానాలు వచ్చాయన్నది తేలుతుంది. పట్టణ ప్రాంత ఓటర్లు తమకు పట్టం కడతారని కాంగ్రెస్ భావిస్తుంది. ప్రభుత్వం తన పట్టును పట్టణాల్లో నిలుపుకునేందుకు ఈ మేరకు త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరిపితే ఆశించిన ఫలితాలు దక్కుతాయని కాంగ్రెస్ భావిస్తుంది. ముందుగా పట్టణాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటలను ఉండేలా ప్లాన్ చేసుకుంటుంది.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వెళితే మంచి ఫలితాలు సాధించవచ్చని నమ్ముతుంది. బీసీలు అండగా నిలుస్తారని, తద్వారా మున్సిపల్ ఎన్నికల్లో కూడా జెండా ఎగురవేయవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ మేరకు మంత్రి వర్గ సమావేశంలో చర్చించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాల్సి ఉంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జడ్పీ ఎన్నికలు నిర్వహించాలన్నది ఎన్నికల కమిషన్ అభిప్రాయం కావడంతో ఆ మేరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అంతా సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద ఇక మరో మూడు నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల వేడి కొనసాగే అవకాశముంది.

# సజ్జనార్ నేతృత్వంలో సిట్... ఫోన్ ట్యాపింగ్ అప్ డేట్



**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:**
జూన్ 2024లో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సాధారణ పోలీస్ విచారణగా సాగుతున్న ఈ కేసును మరింత లోతుగా, పారదర్శకంగా విచారించేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందిఈ కేసును హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, దర్యాప్తులో వేగం తగ్గడం, కీలక సూత్రధారులను పట్టుకోవడంలో జాప్యం జరగడంపై ప్రభుత్వం అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో కేవలం కొంతమంది అధికారుల అరెస్టుతోనే ప్రక్రియ ఆగిపోయిందని, అసలైన రాజకీయ కోణాన్ని వెలికితీయడంలో ఇప్పటివరకు జరిగిన విచారణ సరిపోలేదని భావించిన సర్కార్, ఈ బాధ్యతను సజ్జనార్‌కు అప్పగించింది. తాజాగా నియమితులైన సిట్ ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయి? దీని వెనుక ఉన్న రాజకీయ పెద్దలెవరు? అనే కోణంలో సిట్ విచారణ జరుపుతుందని భావిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో ఇజ్రాయెల్ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకున్న పరికరాలను ఎలా వాడారు? అనేది నిగ్గు తేల్చనుంది. ఎస్ఐబీ కార్యాలయంలో సాక్ష్యాలను మాయం చేసేందుకు ధ్వంసం చేసిన కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌ల నుంచి డేటాను రీట్రీవ్ చేయడంపై దృష్టి పెట్టనుంది. హవాలా మార్గాల్లో నగదు రవాణాకు మరియు ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల ఫోన్లను ట్రాక్ చేయడానికి ఈ వ్యవస్థను ఎలా ఉపయోగించుకున్నారో సిట్ ఆధారాలు సేకరిస్తుందివివాదాస్పద, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో సీనియర్ అధికారి వీసీ సజ్జనార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. టెక్నాలజీపై అవగాహన ఉండటంతో పాటు, కఠినమైన అధికారిగా ఆయనకున్న ఇమేజ్ ఈ కేసులో బాధితులకు నమ్మకాన్ని కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆయనకు సహకరించేందుకు మరికొందరు దక్షత కలిగిన అధికారులను కూడా ఈ బృందంలో చేర్చారు. నిందితులను అరెస్టు చేసి చాలా రోజులు జైల్లో పెట్టారు. ప్రభాకర్ రావును అమెరికా నుంచి రప్పించి ప్రశ్నించారు. అయితే ఈ కేసులో ఆధారాలేమీ లభించడండ లేదని తెలుస్తోంది. అందుకే సజ్జనార్ రంగంలోకి దింపారని భావిస్తున్నారు. సిట్ రంగంలోకి దిగిన తర్వాత ఈ కేసులో కీలకమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేశారని అప్పటి విపక్ష నేతలు రేవంత్ రెడ్డి, బండి సంజయ్ సహా చాలా మంది ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇంటలిజెన్స్ విభాగంలో అత్యంత సున్నితమైన డేటా కనిపించకుండా పోవడంతో విచారణ చేపట్టారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. కానీ ఆధారాలు సేకరించడంలో పోలీసులు సక్సెస్ లేకపోవడంతో సిట్ కు కేసును అప్పగించాలని చాలా ఆలస్యంగా నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# గ్రేటర్ పై కమలం దృష్టి....



**హైదరాబాద్, డిసెంబర్ 20, పెన్ పవర్:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో దెబ్బతిన్న తెలంగాణ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తో సమానంగా అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి హైదరాబాద్ మేయర్ పీఠాన్నిచేపట్టాలని కసితో ఎన్నికల బరిలోకి దిగాలని యోచిస్తుంది. ఇందుకోసం తెలంగాణలో బీజేపీకి ప్రత్యేక వ్యూహం అమలు చేయాలని నిర్ణయించింది. జీహెచ్ఎంసీ, స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టిన బీజేపీ నాయకులు ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో సత్తా చాటాలని చూస్తోంది. ఈరోజు ప్రత్యేకంగా ఢిల్లీ లో ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు సమావశమై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు లోక్ సభ, రాజ్యసభ్యులు పాల్గొన్నారని తెలిసింది.ప్రత్యేక ప్రచార వ్యూహాన్ని ముందు నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. స్థానికంగా బలమైన అభ్యర్థులను గుర్తించడం, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. తెలంగాణలో పార్టీ బలాన్ని పెంచేందుకు కలిసి పనిచేయాలని బీజేపీ ఎంపీలు నిర్ణయించారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు, మున్సిపాలిటీలు, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా 'ప్రత్యేక వ్యూహం' అమలు చేయాలని వారు తీర్మానించారు. అభ్యర్థుల ఎంపిక కీలకం కావడంతో ఆయా నియోజకవర్గాల బాధ్యుల అభిప్రాయాలతో పాటు క్యాడర్ బలపర్చిన వారికే పెద్ద పీట వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.పార్టీ పనితీరుపై మోదీ ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఢిల్లీలో సమావేశమైన పార్లమెంటు సభ్యులు మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు అవసరమైన శక్తియుక్తులను కూడదీసుకుని సమన్వయంతో పనిచేయాలని అందరూ అభిప్రాయపడ్డారు. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం, నిన్న రాత్రి ఢిల్లీలో కిషన్‌రెడ్డి నివాసంలో ఎంపీలు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మార్గాలు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావు మార్గదర్శకత్వంలో పనిచేయడం వంటి అంశాలపై చర్చించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు, మున్సిపాలిటీలు, జెడ్పీటీసీలు సహా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్లాలని ఎంపీలు నిర్ణయించారు.

**పవన్ కు కీలక బాధ్యతలు**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హస్తిన వైపు వెళ్లడం లేదు. ఆయన ఢిల్లీకి వెళ్లి చాలా రోజులవుతుంది. బీజేపీ పెద్దలతో ఆయన టచ్ లో ఉన్నప్పటికీ ఆయన పెద్దగా ఢిల్లీకి వెళుతున్నట్లు కనిపించడం లేదు. మరొకవైపు జనసేనానితో బీజేపీ అగ్రస్థాయి నేతలు టచ్ లోనే ఉన్నారని తెలుస్తోంది. ఆయనను ఏ రకంగా ఉపయోగించుకోవాలన్న దానిపై బీజేపీ కేంద్ర నాయకత్వం ఒక రోడ్ మ్యాప్ ను కూడా తయారు చేసిందని అనాలి. దక్షిణాది రాష్ట్రాల్లో బలపడాలనుకుంటున్న బీజేపీ పెద్దలకు పవన్ కల్యాణ్ ఒక ఆయుధంగా కనిపించారు. ముందుగా తమిళనాడులో పవన్ కల్యాణ్ సేవలను ఎక్కువగా వినియోగించుకోవాలని బీజేపీ కేంద్ర నాయకత్వం ఇప్పటికే డిసైడ్ అయింది.జనసేన ఇప్పుడు తెలంగాణలోనూ బలోపేతం కావాలని పవన్ కల్యాణ్ భావిస్తుండటానికి వెనక కూడా బీజేపీ పెద్దల ఆలోచన ఉందని తెలుస్తోంది. ప్రధానంగా జనసేనను తెలంగాణలో బలోపేతం చేసినట్లయితే అందిన నిఘా నివేదికల ప్రకారం అవసరమైతే పొత్తు పెట్టుకోవచ్చు. లేకుంటే యువత, కొన్ని సామాజికవర్గం ఓట్లను చీలిస్తే ప్రత్యర్థి పార్టీలు నష్టపోతాయన్న అంచనా కావచ్చు. అందుకే ఎప్పుడూ లేనిది జనసేనాని తెలంగాణ జనసేన నాయకత్వంపై దృష్టి పెట్టడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. నిజానికి టీడీపీ, వైసీపీ వంటి పార్టీలే తెలంగాణను వదిలేశాయి. కానీ పవన్ కల్యాణ్ తెలంగాణ రాజకీయాలపై దృష్టి పెట్టారంటే బీజేపీ వ్యూహంలో భాగమేనంటున్నారుఇక తమిళనాడు, కేరళ, కర్ణాటక ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ ఒక తురుపు ముక్కగా బీజేపీ కేంద్ర నాయకత్వం భావిస్తుంది. చూసేవారికి పవన్ కల్యాణ్ బీజేపీ నేతలతో పెద్దగా టచ్ గా లేరనిపిస్తుంది. కానీ ఆయన సనాతన ధర్మం, హిందూ ధర్మం వంటి నినాదాలు బీజేపీ నుంచి వచ్చినవేనని ఖచ్చితంగాచెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోనూ రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని బీజేపీ నాయకత్వం కూడా గట్టిగా భావిస్తుంది. చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో ఉన్నంత వరకూ ఓకే. తర్వాత పవన్ కల్యాణ్ తో గేమ్ ఏపీలో నడిపించవచ్చన్న భావన కూడా ఉండిఉండవచ్చు అని అంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్, బీజేపీ డైరెక్షన్ లోనే నడుస్తున్నారని స్పష్టంగా కనిపిస్తుంది.

# త్వరలోనే నేను మంత్రిని...



**నల్గొండ, డిసెంబర్ 20, పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు త్వరలోనే మంత్రి పదవి దక్కుతుందని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై గత కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోస్తున్నాయి. త్వరలోనే జరగబోయే క్యాబినెట్ విస్తరణలో తనకు ఖచ్చితంగా చోటు లభిస్తుందని ఆయన అత్యంత ధీమా వ్యక్తం చేశారు. ఓ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాసేవలో తాను ఎప్పుడూ ముందుంటానని, పార్టీ కోసం తాను చేసిన కృషిని అధిష్టానం గుర్తిస్తుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే శుభవార్త వింటారని, మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మంత్రి పదవి రాలేదని పదే పదే సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన ఇటీవలి కాలంలో సైలెంట్ గా ఉంటున్నారు. మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు ఖాళీగా ఉన్నాయి. కానీ మొత్తం కేబినెట్ ను ప్రక్షాళన చేసి ఐదారుగుర్ని తొలగించి కొత్త వారికి ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా ఈ అంశంపై తరచూ మాట్లాడుతున్నారు. తనకు మంత్రి పదవి చేపట్టే ఉద్దేశం లేదంటున్నారు. ఆయన మాటలు కసరత్తు జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నాయి. ఈ సమయంలో రాజగోపాల్ రెడ్డి ఇంత బహిరంగంగా ప్రకటన చేయడం వెనుక అధిష్టానం నుంచి స్పష్టమైన హామీ వచ్చి ఉంటుందని ఆయన వర్గీయులు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే. ఇద్దరూ సీనియర్లే. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇద్దరూ మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు అదే జిల్లా నుంచి రెడ్డి స్వామాజికవర్గ నుంచి మరో నేతకు మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉండదు. అయితే మొత్తం కేబినెట్ ను ప్రక్షాళన చేయాలనుకుటున్నారు కాబట్టి ఆయన సోదరుడు వెంకటరెడ్డిని తప్పించి ...రాజగోపాల్ రెడ్డికి చాన్స్ ఇస్తారని అనుకుంటున్నారు. వెంకటరెడ్డిని ఏఐసీసీలోకి తీసుకుంటారని అంటున్నారు. ఇలా చేయడం వల్ల కోమటిరెడ్డి కుటుంబంలో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. మంత్రి పదవి ఇవ్వకపోతే దేనికైనా తెగిస్తాననన్నట్లుగా రాజగోపాల్ వ్యవహరిస్తున్నారు. అందుకే కాంగ్రెస్ హైకమాండ్ తీసుకోబోయే నిర్ణయం ఆసక్తి కలిగిస్తోంది.

# స్పీకర్ నిర్ణయం చట్టబద్ధమేనా?

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ శాసనసభ స్పీకర్ ఇటీవల ఎమ్మెల్యేల పార్టీ మార్పిడి అంశంపై తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల పరిధిని దాటి దేశవ్యాప్తంగా రాజ్యాంగ, న్యాయ, రాజకీయ వర్గాల్లో విస్తృతమైన చర్చకు దారి తీసింది. సంబంధిత ఎమ్మెల్యేలు ఇంకా తమ అసలు పార్టీలోనే కొనసాగుతున్నారని, పార్టీ మార్పిడిగా నిర్ధారించేందుకు అవసరమైన చట్టబద్ధమైన, స్పష్టమైన, శాస్త్రీయ ఆధారాలు లేవని స్పీకర్ ప్రకటించడంతో ఈ వివాదం మరింత సున్నితమైన మలుపు తిరిగింది. ఒకవైపు ఈ నిర్ణయాన్ని రాజ్యాంగ పరిధిలో తీసుకున్న చట్టబద్ధమైన చర్యగా సమర్థించే వర్గాలు ఉండగా, మరోవైపు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్ వ్యవహరించారని విమర్శించే స్వరాలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్, అంటే యాంటీ డిఫెక్షన్ చట్టం ప్రకారం, ఎమ్మెల్యేల పార్టీ మార్పిడిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం పూర్తిగా శాసనసభ స్పీకర్‌కే ఉంటుంది. గవర్నర్ గానీ, కోర్టులు గానీ మొదటిసారిగా ఈ అంశంపై తీర్పు చెప్పే స్థాయిలో ఉండవు. తెలంగాణ స్పీకర్ కూడా ఇదే రాజ్యాంగాధికారాన్ని వినియోగించు కున్నట్లు అధికారికంగా స్పష్టం చేశారు. పార్టీ మార్పిడి అనేది కేవలం రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఇతర పార్టీల నేతలతో వేదిక పంచుకోవడం, లేదా వారి కార్యక్రమాల్లో పాల్గొనడం ఆధారంగా తేల్చలేమని స్పీకర్ అభిప్రాయం. పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా త్యజించినట్టు స్పష్టమైన రికార్డులు, విప్ ఉల్లంఘనకు సంబంధించిన అధికారిక ఓటింగ్ ఆధారాలు, లేదా మరో పార్టీలో చేరినట్టు స్పష్టమైన ప్రకటనలు లేకుండా అనర్హత వేటు సాధ్యం కాదన్నదే ఆయన నిర్ణయ సారాంశం. ఈ నిర్ణయానికి రాజ్యాంగపరమైన, న్యాయపరమైన ఆధారాలున్నాయన్న వాదనను పలువురు న్యాయ నిపుణులు ముందుకు తెస్తున్నారు. "స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం త్యజించడం" అన్న భావనను కోర్టులు ఎప్పుడూ కఠినంగా, పరిమిత అర్థంతోనే వ్యాఖ్యానించాయి. కేవలం ఇతర పార్టీలకు అనుకూలంగా మాట్లాడటం లేదా వారి కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే పార్టీ మార్పిడికి తుది ఆధారంగా పరిగణించ లేమన్న తీర్పులు గతంలో వెలువడ్డాయి. ఈ న్యాయ ధోరణినే తెలంగాణ స్పీకర్ అనుసరించారని, అందువల్ల ఆయన నిర్ణయం చట్టబద్ధంగానే ఉందన్న అభిప్రాయం ఒక వర్గంలో బలంగా వ్యక్తమవుతోంది. అయితే రాజకీయ కోణంలో చూస్తే ఈ నిర్ణయం తీవ్ర విమర్శలకు కూడా గురవుతోంది. ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసినప్పుడు, ఆ పార్టీకి విరుద్ధంగా వ్యవహరించే ఎమ్మెల్యేలు సాంకేతిక కారణాలతో అనర్హత నుంచి తప్పించుకోవడం ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధమని విమర్శకులు అంటున్నారు. "శాస్త్రీయ ఆధారాలు లేవు" అన్న కారణంతో పార్టీ మార్పిడిని గుర్తించక పోవడం చట్టంలోని లోపాలను ఉపయోగించు కున్నట్లేనని, ఇది రాజకీయ నైతికతను బలహీన పరుస్తుందని వారు ఆరోపిస్తున్నారు. ఈ విమర్శలు తెలంగాణకే పరిమితం కావుబీ గతంలో కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ స్పీకర్ నిర్ణయాలపై ఇలాంటి ఆరోపణలే వినిపించాయి.తెలంగాణ సందర్భంలో ఈ నిర్ణయం మరింత ప్రాధాన్యం సంతరించు కోవడానికి కారణఇది గవర్నర్ చేసిన వ్యాఖ్యలతో అనుసంధానమై ఉండటమే. పార్టీ మార్పిడికి స్పష్టమైన ఆధారాలు లేవన్న భావనను గవర్నర్ కూడా వ్యక్తం చేయడంతో, అధికార పక్షం దీన్ని స్పీకర్ నిర్ణయానికి రాజ్యాంగ పరిరక్షణగా భావిస్తోంది. అయితే విమర్శకుల దృష్టిలో ఇది రాజ్యాంగ సంస్థల మధ్య అనవసర సమన్వయంగా కనిపిస్తోంది. గవర్నర్ అభిప్రాయం రాజకీయంగా ప్రభావం చూపవచ్చును గానీ, పార్టీ మార్పిడిపై తుది తీర్పు చెప్పే అధికారం పూర్తిగా స్పీకర్‌కే పరిమితమని వారు గుర్తుచేస్తున్నారు. గత అనుభవాలతో పోలిస్తే తెలంగాణ స్పీకర్ నిర్ణయం పూర్తిగా అపూర్వమైనదీ కాదు, పూర్తిగా అసాధారణమైనదీ కాదు. 2019లో కర్ణాటకలో, 2020లో మధ్య ప్రదేశ్‌లో, 2022%–%23లో మహారాష్ట్రలో స్పీకర్లు



తీసుకున్న నిర్ణయాలు కూడా చట్టబద్ధత, రాజకీయ నైతికత మధ్య ఊగిసలాడిన ఉదాహరణలే. చాలా సందర్భాల్లో కోర్టులు తక్షణ జోక్యం చేయకుండా, స్పీకర్ తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూసే ధోరణినే అనుసరించాయి. తెలంగాణలో కూడా ఇదే న్యాయపరమైన మార్గం కొనసాగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశంలో పార్టీ మార్పిడుల చరిత్రను పరిశీలిస్తే, ఈ సమస్య కొత్తది కాదన్న విషయం స్పష్టమవుతుంది. 1967 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఆధిపత్యం తగ్గిపోవడంతో అనేక రాష్ట్రాల్లో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అధికార ఆశ, రాజకీయ లాభాల కోసం ఎమ్మెల్యేలు తరచూ పార్టీలు మారడం మొదలు పెట్టారు. హర్యానాకు చెందిన గయాలాల్ ఒకే రోజులో మూడు సార్లు పార్టీ మారిన ఘటన రాజకీయ నైతిక పతనానికి ప్రతీకగా నిలిచింది. "ఆయా రామ్ గయా రామ్" అన్న పదం అప్పటినుంచి పార్టీ మార్పిడికి పర్యాయ పదంగా మారింది. 1967 నుంచి 1985 మధ్య దేశవ్యాప్తంగా వందలాది ఎమ్మెల్యేలు పార్టీలు మార్చగా, దాదాపు యాభైకి పైగా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కారణంగానే కూలిపోయినట్టు పార్లమెంటరీ రికార్డులు చెబుతున్నాయి.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పది వ షెడ్యూల్‌ను చేర్చి యాంటీ డిఫెక్షన్ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. ప్రజలు ఓటు వేసిన పార్టీకి కట్టుబడి ఉండాల్సిన బాధ్యతను ప్రజాప్రతినిధులపై విధించడమే దీని ఉద్దేశం. పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా త్యజించినా, పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేసినా అనర్హత వేటు పడేలా నిబంధనలు రూపొందించారు. అయితే మొదట్లో పార్టీ విభజనకు అవకాశం ఇవ్వడం రాజకీయ దుర్వినియోగానికి దారి తీసింది. దీంతో 2003లో 91వ సవరణ ద్వారా 'స్ప్లిట్' నిబంధనను తొలగించి, కనీసం మూడొంతుల సభ్యులు కలసి విలీనమైతేనే అది చట్టబద్ధమని స్పష్టం చేశారు. అయినప్పటికీ పార్టీ మార్పిడులు పూర్తిగా ఆగలేదుబీ అవి మరింత సాంకేతికంగా, చట్టాన్ని చుట్టుకొనే విధంగా కొనసాగుతున్నాయి. పార్టీ మార్పిడిని నిర్ధారించేందుకు అవసరమైన "శాస్త్రీయ ఆధారాలు" ఏవన్నదే ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. యాంటీ డిఫెక్షన్ చట్టం ప్రకారం పార్టీ సభ్యత్వ రాజీనామా లేఖలు, మరో పార్టీలో చేరినట్టు అధికారిక ప్రకటనలు, విప్ ఉల్లంఘనకు సంబంధించిన ఓటింగ్ రికార్డులు, సభలోని ప్రవర్తనపై స్పష్టమైన డాక్యుమెంట్లే ప్రధాన ఆధారాలుగా పరిగణిస్తారు. కేవలం వేదికలు పంచుకోవడం, మీడియా వ్యాఖ్యలు, రాజకీయ అనుకూలత ప్రదర్శనలు మాత్రమే తుది ఆధారాలుగా కోర్టులు అనేక సందర్భాల్లో అంగీకరించలేదు. అందుకే "వారు ఇంకా తమ పార్టీలోనే ఉన్నారు" అన్న నిర్ణయాలు తరచూ వెలువడుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పులు ఈ విషయంలో కీలక మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. 1992లో ఒక కేసులో స్పీకర్ నిర్ణయం తుది అయినా, అది న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని పేర్కొంది. 2016లో అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాజకీయ సంక్షోభాల్లో గవర్నర్ అధికారాలకు స్పష్టమైన పరిమితులు విధించింది. 2020లో కర్ణాటక ఎమ్మెల్యేల రాజీనామాల కేసులో పార్టీ మార్పిడిపై నైతిక విమర్శలు చేసినప్పటికీ, రాజీనామా చేసిన సభ్యులు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని అడ్డుకోలేమని తేల్చింది. 2023లో మహారాష్ట్ర శివసేన వివాదంలో పార్టీ గుర్తింపు, అసలైన పార్టీ అంశాల్లో స్పీకర్ పాత్ర, ఎన్నికల సంఘం అధికారాలపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ తీర్పులన్నీ యాంటీ డిఫెక్షన్ చట్టం అమలులో ఇంకా స్పష్టత అవసరమని సూచిస్తున్నాయి. మొత్తానికి తెలంగాణ శాసనసభ స్పీకర్ తీసుకున్న నిర్ణయం వ్యక్తిగత అభిప్రాయం కాదుబీ అది రాజ్యాంగం స్పీకర్‌కు అప్పగించిన అధికారాల ప్రతిఫలం. అదే సమయంలో ఈ నిర్ణయం పార్టీ మార్పిడులపై ఉన్న చట్టపరమైన పరిమితులు, రాజకీయ నైతిక లోపాలు, ప్రజాస్వామ్యంపై పెరుగుతున్న అవిశ్వాసాన్ని కూడా బహిర్గతం చేస్తోంది. చట్టపరంగా స్పీకర్ నిర్ణయం సరైనదిగా కనిపించినా, ప్రజాస్వామ్య ఆత్మకు అది ఎంతవరకు న్యాయం చేస్తుందన్న ప్రశ్న మాత్రం మిగిలే ఉంది. తెలంగాణలో తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలకు ఒక నిదర్శనంగా మారుతుందా, లేక పార్టీ మార్పిడులను మరింత చట్టపరమైన ముసుగులో కొనసాగించే దారిని చూపిస్తుందా అన్నది కాలమే తేల్చాలి. విజ్ఞుల అభిప్రాయాలు ఈ విషయంలో తీవ్రంగా విభేదిస్తున్నాయి. కొందరు యాంటీ డిఫెక్షన్ చట్టం ఎమ్మెల్యేల అంతఃకరణ స్వేచ్ఛను హరిస్తోందని, వారిని పార్టీ అధినాయకత్వానికి బానిసలుగా మారుస్తోందని విమర్శిస్తుంటే, మరికొందరు ఈ చట్టం లేకపోతే ప్రజాస్వామ్యం బహిరంగంగా కొనుగోలు రాజకీయాలకు బలవుతుందని హెచ్చరిస్తున్నారు. స్పీకర్ స్థానంలో స్వతంత్ర న్యాయ ట్రిబ్యునల్‌కు ఈ అధికారాన్ని అప్పగించాలన్న సూచనలు కూడా బలపడుతున్నాయి. అలాగే గవర్నర్ పాత్రను రాజ్యాంగంలో మరింత స్పష్టంగా నిర్వచించాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ పెరుగుతోంది. అంతిమంగా, తెలంగాణ స్పీకర్ నిర్ణయాన్ని ఒక తాత్కాలిక రాజకీయ వివాదంగా మాత్రమే చూడలేం. ఇవి భారత ప్రజాస్వామ్యంలో పార్టీ మార్పిడిపై ఉన్న చట్టపరమైన అస్పష్టతలు, సంస్థాగత బలహీనతలు, రాజకీయ నైతిక పతనాన్ని మరోసారి స్పష్టంగా వెలుగులోకి తెచ్చాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే కేవలం చట్టాలు సరిపోవు, ఆ చట్టాలను అమలు చేసే సంస్థల స్వతంత్రత, రాజ్యాంగ విలువలపై రాజకీయ నాయకుల నిబద్ధత, ప్రజాస్వామ్య నైతికత కూడా సమానంగా అవసరం. లేనిపక్షంలో పార్టీ మార్పిడులు చట్టాన్ని చుట్టుకొనే రాజకీయ వ్యూహాలుగానే మిగిలి, ప్రజల విశ్వాసాన్ని మరింత క్షీణింపజేస్తూనే ఉంటాయి.

## శిశు మందిర్ రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం

**బెల్లంపల్లి, డిసెంబర్ 20పెన్ పవర్: :** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో శిశు మందిర్ రోడ్డు వెడల్పు పనులను అధికారులు శనివారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో, సిఐల పటిష్ట బందోబస్తు నడుమ శిశు మందిర్ పాఠశాల ప్రహరీ గోడ, తరగతి గదులను జెసిబి యంత్రంతో కూల్చివేశారు. ఇరువైపులా 60 అడుగుల మేర రోడ్డును విస్తరించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## నూతన సర్పంచ్‌లకు ఆదివాసి యువత ఘన సన్మానం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20పెన్ పవర్:** ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన నూతన సర్పంచ్ బుర్స పోచయ్య గారిని, జంబుల్ దారి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ కొమరం పవన్, మరియు బంబారా గ్రామ పంచాయతీ ఆదివాసి యువత శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కొలవార్ యువత వెంకీ, సుధాకర్, రాజశేఖర్, పవన్, వాసుదేవ్, మధుకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఓ వేధింపులపై కేజీబీవి విద్యార్థినుల ఆందోళన

**సిర్పూర్, డిసెంబర్ 20పెన్ పవర్:** వాంకిడి మండలంలోని కేజీబీవి బాలికల విద్యాలయంలో హాస్టల్ ఎస్ఓ తమను మానసికంగా వేధిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపిస్తూ విద్యార్థినులు తరగతులను బహిష్కరించారు. ఆమె ప్రవర్తన వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అవమానకరంగా సంబోధిస్తూ, బీసీ%–%డి విద్యార్థినులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తోందని విద్యార్థినులు తెలిపారు. న్యాయం కోరుతూ విద్యార్థినులు తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఓపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పాకిస్తాన్ కంటే బంగ్లాదేశ్ తోనే ముప్పు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20, పెన్ పవర్:**
మన దేశానికి అతిపెద్ద శత్రువు పాకిస్తాన్.. ఆ దేశం నుంచే మనకు ముప్పు పొంచి ఉంది. సరిహద్దుల్లో పాకిస్తాన్ వెంటనే మన భద్రతా దళాలు నిత్యం గస్తీ కాస్తుంటాయి. అయితే పాకిస్తాన్ నుంచి కాకుండా, మనకు ప్రధాన ముప్పు బంగ్లాదేశ్ నుంచి పొంచి ఉందని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ హెచ్చరించింది.. బంగ్లాదేశ్ లో విముక్తి యుద్ధం తర్వాత అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయని.. అది భారతదేశానికి అతిపెద్ద ఇబ్బందిగా మారుతోందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హెచ్చరించిందికాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు శశిధరూర్ నేతృత్వంలోని ప్యానెల్ బంగ్లాదేశ్ లో చోటు చేసుకుంటున్నా రాజకీయ మార్పులు, చైనా, పాకిస్తాన్ నుంచి పెరుగుతున్న రకరకాల ప్రభావాలు, పాకిస్తాన్ ప్రధానమంత్రి షేక్ హసీనా తన పదవి కోల్పోవడం.. ఈ పరిణామాలపై భారత జాగ్రత్తగా ఉండాలని పార్లమెంటరీ కమిటీ హెచ్చరించింది. బంగ్లాదేశ్ విషయంలో భారత్ తన వ్యూహాన్ని మరోసారి సమీక్షించుకోవాలని సూచించింది."1971లో
అనేక సవాళ్ళు ఎదురయ్యాయి. ఈ క్రమంలో అవి ఒక కొత్త ఆవిర్భావానికి దారితీసాయి. ఇప్పుడు ఆ సవాల్ మరింత తీవ్రంగా మారింది.. తరాల మధ్య అంతరం ఏర్పడిన నేపథ్యంలో రాజకీయ వ్యవస్థలో మార్పు కావాల్సిందే. భారతదేశం ఇప్పుడు ఈ విషయాల గురించి ఆలోచించాలని" పార్లమెంటరీ కమిటీ సూచించింది. అంతేకాదు పాకిస్తాన్ తో బంగ్లాదేశ్ సాగిస్తున్న సంబంధాలు, బంగ్లాదేశ్ లో చిన్న పెడుతున్న పెట్టుబడులు ఆందోళన కలిగిస్తున్నాయని పార్లమెంటరీ కమిటీ హెచ్చరించింది.. Mongla port, లాల్మో నిర్హాట్ ఎయిర్ బేస్, పెకువా జలాంతర్ గామే స్థావరం వంటి విషయాలను పార్లమెంటరీ కమిటీ ప్రముఖంగా ప్రస్తావించింది.బంగ్లాదేశ్లో జమాతే ఇస్లామి అనే సంస్థ బలంగా కూతలు ఉందని.. దీన్ని కూడా చైనా కలుపుకుపోతోందని..

తన స్థావరాలను ఏర్పాటు చేసుకోవడానికి చైనా ముమ్మరంగా అడుగులు వేస్తోందని పార్లమెంటరీ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. డెవలప్మెంట్, కనెక్టివిటీ, పోర్ట్ ల అనుసంధానం వల్ల బంగ్లాదేశ్ ను చైనా నుంచి దూరం చేయవచ్చని పార్లమెంటరీ కమిటీ సూచించింది. బంగ్లాదేశ్ లో
రాడికల్ ఇస్లామిక్ శక్తులు బలపడుతున్నాయని, షేక్ హసీనా అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడం వంటి పరిణామాలు బంగ్లాదేశ్లో ఏమైనా చేస్తాయని.. వచ్చే ఎన్నికల్లో అందరిని కలుపుకొని పోయే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని పేర్కొంది

# కరాచీ బేకరీలో క్రిస్మస్ పండుగ వాతావరణం

**హైదరాబాద్ పెన్ పవర్:** క్రిస్మస్ సందర్భంగా కరాచీ బేకరీ తమ స్టోర్లలో ప్రత్యేకమైన పండుగ వాతావరణాన్ని అందిస్తోంది. వినియోగదారుల్ని ఆకట్టుకునేందుకు దుకాణదారులు... స్టోర్లలోని క్రిస్మస్ అలంకరణలు, ఫెస్టివ్ డెకార్ మరియు మొత్తం ఇన్–స్టోర్ అనుభూతి ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. ఈ సందర్భంగా కరాచీ బేకరీ తమ ప్రసిద్ధ ప్లమ్ కేక్ శ్రేణిని కూడా ప్రదర్శిస్తోంది. తాజాగా ప్రారంభించిన జగ్గరీ ప్లమ్ కేక్ మరియు చాకో చిప్ ప్లమ్ కేక్ వేరియంట్లు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. పండుగ గిఫ్టింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కరాచీ బేకరీ ప్రత్యేక క్రిస్మస్ గిఫ్ట్ బాక్సులు మరియు ఫెస్టివ్ ప్యాకేజింగ్ ఆప్షన్లను కూడా పరిచయం చేసింది. క్లాసిక్ ప్లమ్ కేక్, జగ్గరీ ప్లమ్ కేక్, కస్టర్డ్ సాస్, చాక్లెట్ సాస్, స్ప్రింకిల్స్, దుబాయ్ కునాఫే కుకీస్ మరియు క్రిస్మస్ కునాఫా చాక్లెట్ వంటి అంశాలు ఉన్నాయి. అలాగే, పండుగ సందర్భాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కస్టమైజ్డ్ హాంపర్లను కూడా ప్రవేశపెట్టింది. ఇంకా, క్రిస్మస్ అడ్వెంట్ క్యాలెండర్తో పాటు సాంటా, లేడీ సాంటా, రీండీర్ వంటి పండుగ ఆకారాల్లో రూపొందించిన కోకోటిని చాక్లెట్ ఫిగరిన్లను కూడా ఈ సీజన్లో అందిస్తోంది. అదనంగా, ప్రత్యేకంగా ప్రారంభించిన చాక్లెట్ అడ్వెంట్ క్యాలెండర్ కూడా ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## 21 న లయన్స్ క్లబ్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్

లైన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్

**హైదరాబాద్: పెన్ పవర్:** 21 వ తేదీ ఆదివారం ఉదయం ఎస్సార్ నగర్ బాపునగర్ బస్తీలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని లైన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్ తెలియజేసారు.ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభయ బంజారా డిస్ట్రిక్ట్ 320%ూ% ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ క్యాంప్ నిర్వహించబడుతుంది అని అన్నారు.ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్,ఆర్థోపెటిక్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, డెంటల్, కండ్ల పరీక్షలు చేస్తారని డాక్టర్స్ అందుబాటులో ఉంటారని సమాజ సేవలో ఉన్నంత సంతోషం ఎందులో ఉండదని ఎన్నో ట్రస్టులు సమాజ సేవలో పాల్గొంటున్నాయని వాళ్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ హాజరవుతారన్నారు.పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బెట్టింగ్ యాప్... సెలబ్రిటీల ఆస్తుల జప్తు

**ముంబై, డిసెంబర్ 20, పెన్ పవర్:**బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ భారీ చర్యలు చేపట్టింది. ఈడీ కోట్లాది రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది. ఆస్తులు అటాచ్ అయిన వారిలో యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ఉర్వశి రౌతేలా, సోనూ సూద్, మిమీ చక్రవర్తి, అంకుష్ హజ్రా, నేహా శర్మ ఉన్నారు.

యువరాజ్ సింగ్ – 2.5 కోట్లు
రాబిన్ ఉతప్ప – 8.26 లక్షలు
ఉర్వశి రౌతేలా – 2.02 కోట్లు (ఈ ఆస్తి వీరి తల్లి పేరు మీద ఉంది..)
సోనూ సూద్ – 1 కోటి..
మిమీ చక్రవర్తి – 59 లక్షలు
అంకుష్ హజ్రా – 47.20 లక్షలు
నేహా శర్మ – 1.26 కోట్లు

ఈడీ నేటి చర్యలో భాగంగా 7.93 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది..
ఇంతకుముందు ఇదే కేసులో ఈడీ శిఖర్ ధావన్ ఆస్తులను 4.55 కోట్ల రూపాయలు జప్తు చేసింది.
సురేష్ రైనా ఆస్తులను 6.64 కోట్ల రూపాయలు అటాచ్ చేసింది.
ఇప్పటివరకు 1X బెట్ కేసులో ఈడీ 19.07 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది.

కేసు ఏమిటి

ఈడీ దర్యాప్తులో 1xBet, దాని ఇతర బ్రాండ్లు 1xBat, Sporting Lines భారతదేశంలో ఎటువంటి అనుమతి లేకుండా ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయని తేలింది.ఈ సెలబ్రిటీలు విదేశీ కంపెనీలతో ఎండార్స్‌మెంట్ అంటే ప్రకటనల ఒప్పందాలు చేసుకున్నారని, 1xBet ప్రమోషన్ కోసం వీడియోలు, సోషల్ మీడియా పోస్ట్‌ల ద్వారా ప్రకటనలు చేశారని దర్యాప్తులో తేలింది.ఈ చెల్లింపులు నేరుగా భారతదేశంలో కాకుండా, అసలు మూలాన్ని దాచిపెట్టడానికి విదేశీ మార్గాల ద్వారా మళ్లించారు. ఈడీ ప్రకారం, ఈ డబ్బు అక్రమ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బు, దానిని చట్టబద్ధం చేయడానికి ఈ ఒప్పందాలు చేసుకున్నారు.ఈడీ దర్యాప్తులో 1xBet భారతదేశంలో బెట్టింగ్ కోసం వేలాది నకిలీ లేదా ఇతరుల పేర్లతో ఖాతాలను ఉపయోగించినట్లు తేలింది. ఇప్పటివరకు 6000కు పైగా ఇలాంటి ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాలలో బెట్టింగ్ డబ్బు జమ చేశారు, ఆపై డబ్బును ట్రాక్ చేయకుండా ఉండటానికి అనేకసార్లు వివిధ చెల్లింపు గేట్‌వేల ద్వారా బదిలీ చేశారు.ఈడీ దేశంలోని నాలుగు చెల్లింపు గేట్‌వేలపై దాడులు నిర్వహించింది. ఇప్పటివరకు 60కి పైగా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసింది. ఈ ఖాతాలలో సుమారు 4 కోట్ల రూపాయలను నిలిపివేశారు.

## 5 ఏళ్లలో లక్ష 80 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి

**ముంబై, డిసెంబర్ 20, పెన్ పవర్:** కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ భారతదేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని ఒక పెద్ద జాతీయ సమస్యగా అభివర్ణించారు. పార్లమెంటులో తన ప్రసంగంలో, గణాంకాల ప్రకారం, భారతదేశంలో సంవత్సరానికి సుమారు 4.8 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, వీటిలో దాదాపు 1.8 లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల విషయంలో అత్యంత దారుణమైన రికార్డు మన దేశానిదేనని ఆయన అంగీకరించారు.గడ్కరీ మాట్లాడుతూ, తాను ఏదైనా అంతర్జాతీయ సమావేశానికి హాజరైనప్పుడు, అక్కడ రోడ్డు ప్రమాదాలు లేదా సంఘటనలకు సంబంధించిన ప్రశ్నలు అడిగినప్పుడు, తాను ముఖం దాచుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. అయితే, భారతదేశంలో ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయో, వాటి కారణంగా కేంద్ర రోడ్డు మంత్రి తన ముఖం దాచుకోవాల్సి వస్తుందో మీకు సందేహం రావచ్చు. దాని గురించి తెలుసుకుందాం.భారతదేశంలో గత 5 సంవత్సరాల గణాంకాలు 2018 నుంచి 2022 మధ్య రోడ్డు ప్రమాదాల్లో 7.77 లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది చాలా దారుణమైన రికార్డు అని తెలియజేస్తున్నాయి. ఈ ప్రమాదాలు తగ్గడం లేదు. 2024లో ఈ సంఖ్య సుమారు 1.80 లక్షలకు చేరుకుంది. అంటే, ప్రతిరోజూ సుమారు 485 మంది రోడ్డు ప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోతున్నారు. 2014లో మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని, కానీ తాను దానిని సాధించలేకపోయానని, రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి బదులుగా పెరిగాయని గడ్కరీ బహిరంగంగా అంగీకరించారు.కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు ప్రమాదాలను దేశానికి ఒక పెద్ద సమస్యగా అభివర్ణించారు. ఆయన ప్రకారం, రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ సంఖ్య యువతదే. మరణించిన వారిలో దాదాపు 60 శాతం మంది 18 నుంచి 34 సంవత్సరాల మధ్య వయస్సు వారేనని, అంటే చదువు, ఉద్యోగం కుటుంబ బాధ్యతల దశలో ఉన్నారని ఆయన చెప్పారు.కొన్ని ఇతర నివేదికల ప్రకారం, 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వారిలో 66.4 శాతం మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారు. గడ్కరీ దీనిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఈ వయస్సు వారే దేశ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, భవిష్యత్తుకు వెన్నెముక అని అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా భారతదేశం ప్రతి సంవత్సరం తన GDPలో దాదాపు 3 శాతం నష్టాన్ని ఎదుర్కొంటుందని కూడా ఆయన తెలిపారు.దేశంలో రోడ్డు ప్రమాదాల గణాంకాల ప్రకారం, 2018 నుంచి 2022 మధ్య ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది, ఇక్కడ 1,08,882 మంది రోడ్డు ప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోయారు. తమిళనాడు రెండో స్థానంలో ఉంది, ఇక్కడ 84,316 మంది మరణించారు. మహారాష్ట్ర మూడో స్థానంలో ఉంది, ఇక్కడ 66,370 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ గణాంకాలు నిజంగా ఆశ్చర్యకరమైనవి.

**సంవత్సరం వారీగా ప్రమాదాలు, మరణాల సంఖ్య**

గణాంకాల ప్రకారం, 2018లో దేశంలో మొత్తం 4,70,403 రోడ్డు ప్రమాదాలు జరిగాయి, ఇవి అన్ని సంవత్సరాల్లో అత్యధికం. ఈ సంవత్సరంలో 1,57,593 మంది మరణించారు. 2019లో ప్రమాదాలు 4,56,959కి తగ్గాయి, కానీ మరణాల సంఖ్య 1,58,984కి పెరిగింది. 2020లో కరోనా లాక్‌డౌన్ కారణంగా రోడ్లపై వాహనాలు తక్కువగా నడిచాయి, కాబట్టి ప్రమాదాలు 3,72,181కి, మరణాలు 1,38,383కి తగ్గాయి, ఇవి ఈ సంవత్సరాలలో అత్యల్పం. 2021లో పరిస్థితులు సాధారణం కావడంతో, ప్రమాదాలు 4,12,432కి పెరిగాయి. మరణాల సంఖ్య 1,53,972కి చేరుకుంది. 2022లో ప్రమాదాలు 4,61,312గా నమోదయ్యాయి, కానీ అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ సంవత్సరంలో 1,68,491 మంది మరణించారు, ఇది అన్ని సంవత్సరాలలో అత్యధికం.

## విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** మేడ్చల్విద్యార్థులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసి కబడ్డీ ఆడారు. వనివారం నాడు మేడ్చల్ నియోజకవర్గం ముడు చింతలపల్లి పురపాలక పరిధి జగన్ గూడ గ్రామంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను అయన ప్రారంభించారు. ఈ సంర్భంగా మల్లారెడ్డి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు.

## సీఎం రేవంత్ తో ఆర్బీఐ గవర్నర్ భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) గవర్నర్ సంజయ్ మల్హోత్రా భేటీ అయ్యారు. బ్యాంకు బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్కు వచ్చిన ఆర్బీఐ గవర్నర్, జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలు విభాగాల్లో అమలు చేస్తున్న సంస్కరణలను ముఖ్యమంత్రి ఆర్బీఐ గవర్నర్ కు వివరించారు. విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగం పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారురాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రశంసించారు. మరిన్ని సంస్కరణలు, ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అలాగే, తెలంగాణలో క్రమబద్ధం గాని డిపాజిట్ పథకాలను నిషేధయాక్ట్ను నోటిఫై చేయాలని ఆర్బీఐ గవర్నర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని కోరారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్ఫేస్ (ఖూ×) విషయంలో ఆర్బీఐ తీసుకుంటున్న చొరవతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్ల క్లెయిమ్ క్యాంపెయినింగ్ తదితర అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విషవృక్షం అని తెలంగాణ ప్రజలు గమనించలేక పోయారు

**హైదరాబాద్ పెన్ పవర్:** మూర్ఖ పాలనకు విసిగిపోయి.. కన్ఫ్యూజన్ లో కాంగ్రెస్ ఓటేశారుకేంద్ర మంత్రి బండిసంజయ్ కీలక వ్యాఖ్యలువిశాకపట్టణం డిసెంబర్ 20కాంగ్రెస్ విషవృక్షం అని తెలంగాణ ప్రజలు గమనించలేక పోయారని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ మూర్ఖ పాలనకు విసిగిపోయి.. కన్ఫ్యూజన్ లో కాంగ్రెస్ ఓటేశారని అన్నారు. ఈ సందర్భంగా విశాఖ సభలో బండిసంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ హస్తం ఇవాళ తెలంగాణ ప్రజలకు భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఎపిలో డబుల్ ఇంజిన్ సర్కార్ తో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలియజేశారు. ఎపిని తాము స్ఫూర్తిగా తీసుకుంటామని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ను కూకటివేళ్లతో పెకిలిస్తామని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి పనులకు కేంద్ర నిధులు తప్ప.. రాష్ట్రం దగ్గర నిధులు లేవని బండి సంజయ్ పేర్కొన్నారు

## ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి నవదంపతులు మృతి

**యాదాద్రి భువనగిరి డిసెంబర్ 20: పెన్ పవర్:** నవదంపతులు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి–ఆలేరు రైలు మార్గంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎపిలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సింహాచలం(25), భవాని(22) రెండు నెలల క్రితం పెళ్లి చేసుకున్నారు. సింహాచలం హైదరాబాద్లో ఓ రసాయన పరిశ్రమలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. జగద్గిరిగుట్టలోని గాంధీనగర్లో అద్దె ఇల్లు తీసుకొని నివాసం ఉంటున్నారు. విజయవాడలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రైలును ఎక్కారు. వంగపల్లి రైల్వే స్టేషన్ దాటిని తరువాత ఇద్దరు డోర్ వద్ద నిల్చొని ఉన్నారు. డోర్ నుంచి ఇద్దరు కిందపడడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ట్రాక్మెన్ గమనించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. దంపతుల కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు


## గ్రామ సర్పంచులకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సన్మానం

**మంచిర్యాల, డిసెంబర్ 20 పెన్ పవర్:** ఇటీవల గ్రామ సర్పంచులుగా ఎన్నికైన పలువురిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. నీలాయిపేట సర్పంచ్, ఉప సర్పంచులు సుమలత భీమేష్, నేమిలి అర్జున్ లను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సా గౌడ్, జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, కొండ మురళి గౌడ్, దండు భోజన్న, నల్ల రవీందర్ లు పాల్గొన్నారు.

## పోషకాహార దినోత్సవం: విద్యార్థులకు బహుమతులు అందజేత

**చెన్నూరు, డిసెంబర్ 20పెన్ పవర్:** నిర్మల్ మండలంలోని అక్కాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోషకాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేనేజర్ శ్రీనివాస్ బహుమతులు అందజేస్తామని తెలిపారు. సామాజిక సేవతో రుగ్మతల నిర్మూలన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

## కొండగట్టు భూవివాదం.. నిరాహార దీక్ష



**జగిత్యాల, డిసెంబర్ 20పెన్ పవర్:** శనివారం కొండగట్టు అంజనేయ స్వామి సన్నిధానం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఫారెస్ట్ అధికారులు అటవీ ప్రాంతంలో హద్దులు మార్కింగ్ చేసి భూములను స్వాధీనం చేసుకోవడాన్ని నిరసిస్తూ, ఆ భూములన్నీ అంజన్నకే చెందుతాయని హామీ ఇచ్చేవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని వి.హి.ప. అధ్యక్షులు యాగండ్ల లక్ష్మీనారాయణ, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, ముదుగంటి రాజిరెడ్డి తెలిపారు.

# రాజకీయాల్లో అబద్ధాలు ఆడటంలో నోబెల్ ప్రైజ్ ఇస్తే అది రేవంత్ రెడ్డికే వస్తుంది



**హైదరాబాద్ డిసెంబర్ 20; పెన్ పవర్:** రాజకీయాల్లో అబద్ధాలు ఆడటంలో నోబెల్ ప్రైజ్ ఇస్తే అది రేవంత్ రెడ్డికే వస్తుందని విమర్శించారు. నంబర్వన్ జూటాకోర్ అని మాజీ మంత్రి హరీశ్రావు ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50 శాతం లోపే గెలిస్తే.. 66 శాతం గెలిచామని బుకాయిస్తున్నాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 10, 12 స్థానాలకు మించి గెలవదని అన్నారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ కావాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డికి ఎరువులు ఇచ్చే తెలివి ఉందా అని హరీశ్రావు మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికలు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించాయని తెలిపారు. కారు జోరుతో కాంగ్రెస్ బేజారయ్యారని ఎద్దేవా చేశారు. ఎప్పుడైనా లోకల్ బాడీ ఎలక్షన్స్లో అధికార పార్టీ 90 శాతం గెలిస్తే.. పది శాతం ప్రతిపక్ష పార్టీలు గెలుస్తాయని తెలిపారు. కానీ బీఆర్ఎస్ 40 శాతం అంటే.. 4 వేలకు పైగా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు గెలిచారని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్లకు ఇవాళ సన్మాన కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కేసులు పెట్టినా.. ఎన్ని డబ్బులు పంచినా.. గుండాయిజం చేసినా అద్భుతంగా ఎదురించి గెలిచారని అన్నారు. గెలిచిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి మందికి పుట్టిన బిడ్డను కూడా తన బిడ్డ అనే అంటాడని హరీశ్రావు విమర్శించారు. మనం గెలిచిన సర్పంచ్లను కూడా రేవంత్ రెడ్డి తన ఖాతాలోనే వేసుకుంటున్నాడని తెలిపారు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ 35 గెలిస్తే 25 మాత్రమే గెలిచామని అంటున్నాడని మండిపడ్డారు. పంట పండాలంటే నీళ్లు, కరెంటు, ఎరువులు కావాలని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం యాప్లు, మ్యాప్లు కావాలంటున్నాడని అసహనం వ్యక్తం చేశారు. నీ ముఖానికి ఎప్పుడైనా వ్యవసాయం చేశావా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేసీఆర్ హయాంలో కరెంటు ఫుల్లు.. నీళ్లు ఫుల్లు, ఎరువులు ఫుల్లు అని అన్నారు. కానీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని కాంగ్రెస్ సర్కార్పై మండిపడ్డారు. పోయిన యాసంగికి బోనస్ ఎగ్గొట్టారని.. రెండు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో సకాలంలో ఎరువులు ఇచ్చామని గుర్తుచేశారు. రైతుల గ్రామాల్లోకి ఎరువుల లారీలు పంపించామని అన్నారు. యూరియా ఇవ్వడం చేతగాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ది అని విమర్శించారు.ఏడాదిన్నర నుంచి జిల్లా పరిషత్లకు, మున్సిపాలిటీలు, కోఆపరేటివ్ సంస్థలకు ఎన్నికలు పెట్టడం లేదని హరీశ్రావు విమర్శించారు. రైతులు తిరగబడతారని రేవంత్కు అర్థమైందని.. అందుకే ఎన్నికల జోలికి వెళ్లడం లేదని అన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్లను గెలిపిస్తే నిధులు ఆపేస్తామని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో చేసిన ప్రచారంపైనా హరీశ్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం 85 శాతం నిధులు ఢిల్లీ నుంచి గల్లీకి నేరుగా వస్తాయని తెలిపారు. ఆ నిధులను మధ్యలో రేవంత్, మంత్రులు ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి డబ్బులు డైరెక్ట్గా సర్పంచ్ అకౌంట్లలోకి వస్తాయని చెప్పారు. సర్పంచ్ ఎంత పవర్ఫుల్ అంటే ఎమ్మెల్యేకి చెక్ పవర్ లేదని.. మంత్రికి చెక్పవర్ లేదని.. ముఖ్యమంత్రికి చెక్ పవర్ లేదని.. కానీ గ్రామ సర్పంచ్కు చెక్పవర్ అని తెలిపారు. ధైర్యంగా పనిచేయండి.. త్వరలో గెలిచిన సర్పంచ్లకు శిక్షణా కార్యక్రమాలు పెడతామని తెలిపారు. సర్పంచ్ విధివిధానాలు, బాధ్యతలపై ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెడదామని చెప్పారు. ఏమున్నా రెండేళ్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని.. మీరు ఐదేళ్ల కోసం సర్పంచ్గా గెలిచారని తెలిపారు. మీ పదవీకాలంలో మళ్లీ మూడేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఉంటారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన పనులు వీలైనంత వరకు చేయండని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే నేను దగ్గరుండి మీ పనులు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని కొత్తగా ఎన్నికైన సర్పంచ్లకు సూచించారు. తలలో నాలుకలా ఉండాలని.. ఓడిపోయిన వారికి భవిష్యత్ ఉంటదని పేర్కొన్నారు. గెలిచిన వారికి బాధ్యత ఉంటుందని చెప్పారు. ఎదిగినకొద్దీ ఒదగాలి.. ఓపికతో ఉండాలన్నారు. నిన్నటి వరకు దండం పెట్టి ఓటు అడిగి గెలువంగనే మారిపోకూడదని సూచించారు.

## పాడే మోసి కన్నీటి వీడ్కోలు తెలిపిన మంత్రి



**అశ్వారావుపేట, డిసెంబర్ 20 పెన్ పవర్:):** ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణంతో తీవ్రంగా కలత చెందారు. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొని, తన ప్రోటోకాల్ను పక్కనపెట్టి, స్వయంగా పాడె మోస్తూ కడసారి వీడ్కోలు పలికారు. సాధారణ కార్యకర్తలతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచిన మంత్రిని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ విద్యా సదస్సు విజయవంతం చేయాలి: హరినాయక్




**జనగామ, డిసెంబర్ 20 పెన్ పవర్:** డిసెంబర్ 28, 29 తేదీలలో జనగామ జిల్లాలో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర విస్తృతస్థాయి కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని హరినాయక్ పిలుపునిచ్చారు. పర్వతగిరి పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నట్ట రవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల లింగమూర్తి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల విజేతలకు రజక సంఘం ఘన సన్మానం



**జహీరాబాద్, డిసెంబర్ 20( పెన్ పవర్:**నారాయణఖేడ్ నియోజకవర్గంలో 2025 గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయాలు సాధించిన రజక సంఘం సభ్యులకు, సర్పంచులుగా, వార్డ్ సభ్యులుగా గెలిచిన వారికి శ్రీ వెంకటేశ్వర రజక సంఘం నారాయణఖేడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. సంఘం నాయకులు విజేతలకు శాలువాలు కప్పి, బాబా గారి జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వనపర్తిలో స్టడీ హాల్ ప్రారంభం, విద్యార్థులకు సద్వినియోగం



**నారాయణపేట, డిసెంబర్ 20 పెన్ పవర్:** వనపర్తి జిల్లాలో, 20-12-2025న చిట్యాల రోడ్లోని డబుల్ బెడ్రూమ్లలో గంధం బాలరాజు ఏర్పాటు చేసిన ఎస్ఆర్కె స్టడీ హాల్ను సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ స్టడీ హాల్ను విద్యార్థులు సాయంత్రం, సెలవు దినాలలో ఉపయోగించుకొని విద్యను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. 650 కుటుంబాలున్న ఈ డబుల్ బెడ్రూమ్స్లో స్టడీ హాల్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గంధం బాలరాజు, మాజీ కౌన్సిలర్ లక్ష్మి, సిఐటియు నాయకుడు మంద రాజు, శిరీష, అభిద్, సమీర, రాధ, షభానా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వాసికి నంది అవార్డు

**ధర్మపురి, డిసెంబర్ 20 పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఇన్ఛార్జ్గా పనిచేస్తున్న కొవ్వూరి జ్యోతికి ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించింది. ఆమె చేస్తున్న సామాజిక సేవను గుర్తించి, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఇందిరా, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ చేతుల మీదుగా ఈ గౌరవం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.వి.పి అంజనీ కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## మానేరు శివారులో ఇసుక డంపు పట్టుకున్న ఆర్ఐ మనోజ్

**కోరుట్ల, డిసెంబర్ 20 పెన్ పవర్:** బోయినపల్లి మండలం మానువాడలో శనివారం వ్యవసాయ పొలాల్లో అక్రమంగా 10 ట్రాక్టర్ల ఇసుక డంపును రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ పట్టుకున్నారు. మానేరు నుండి అక్రమంగా ఇసుకను డంపు చేస్తున్నారని తెలుసుకున్న ఆయన, ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక డంపులకు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కొత్త సర్పంచ్, ఉపసర్పంచ్లకు ఘన సన్మానం

**పెద్దపల్లి, డిసెంబర్ 20 పెన్ పవర్:** రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో శనివారం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ చింతమడక కళ్యాణ్, ఉపసర్పంచ్ చిక్కుడు సత్యం గార్లను మాజీ సర్పంచ్ చల్ల నారాయణ, ప్రస్తుత సర్పంచ్ ఒల్లల వెంకటేశం ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి గౌరవించారు.

## తమ్ముడు ఉప సర్పంచ్.. అక్క వార్డ్ మెంబర్

**రామగుండం, డిసెంబర్ 20 పెన్ పవర్:** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆవుల శ్రీనివాస్ యాదవ్ వార్డు మెంబర్గా గెలిచి ఉప సర్పంచ్గా ఎన్నికయ్యారు. ఆయన సోదరి తమ్మడవేణి రాధ మరో వార్డు మెంబర్గా విజయం సాధించారు. తమ్ముడు ఉప సర్పంచ్గా, అక్క వార్డు మెంబర్గా ఎన్నిక కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## ఖమ్మం ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**కొత్తగూడెం, డిసెంబర్ 20 పెన్ పవర్:** ఖమ్మం జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక ఉద్యోగిని అరెస్టు చేసి, వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లు, డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు, కీలక దస్తావేజులు స్వాధీనం చేసుకున్నారు. రవాణాశాఖలో అక్రమ వసూళ్లు, దళారుల ద్వారా లంచాలు తీసుకోవడం వంటి అంశాలు బయటపడ్డాయి. కార్యాలయంలో అనధికారిక వ్యక్తులు పనిచేస్తూ, వాహన రిజిస్ట్రేషన్, లైసెన్స్ జారీ వంటి పనులకు మామూళ్లు వసూలు చేస్తున్నట్టు ఆధారాలు లభించాయి. అరెస్టైన వ్యక్తి వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉంది.

## మీరు ఏంటో.. మీ విధానాలేంటో..! రింకూ సింగ్‌ను వరల్డ్ కప్‌కు సెలెక్ట్ చేయడంతో బీసీసీఐపై విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026లో ఇండియా, శ్రీలంక సంయుక్తంగా అతిథ్యమివ్వనున్న టీ20 వరల్డ్ కప్ కోసం భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన స్క్వాడ్‌ను శనివారం (డిసెంబర్ 20) అనౌన్స్ చేసింది. ఫామ్‌లో లేనప్పటికీ సూర్య కుమార్ యాదవ్‌పై నమ్మకం ఉంచిన బీసీసీఐ కెప్టెన్సీ పగ్గాలను అతడికే అప్పగించింది. ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. ఫామ్‌లేమితో సతమతమవుతోన్న టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ గిల్‌పై వేటు వేసింది. ఇక్కడ వరకు బాగానే ఉన్నా.. టీ20 వరల్డ్ కప్ కోసం యంగ్ బ్యాటర్ రింకూ సింగ్‌ను ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారింది. రింకూ సింగ్‌ను టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేయడంపై ఎవరూ అభ్యంతరం చెప్పడం లేదు. కానీ అతడు టీ20 వరల్డ్ కప్ జట్టు ప్రణాళికలో ఉంటే స్వదేశంలో సౌతాఫ్రికాతో జరిగిన 5 మ్యాచుల టీ20 సిరీస్‌కు ఎందుకు పక్కనా బెట్టారనేదే ప్రశ్న. టీ20 వరల్డ్ కప్‌కు రింకూను పరిగణలోకి తీసుకోవాలనుకున్నప్పుడు అతడిని సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్ ఆడించాల్సిందని క్రీడా విశ్లేషకులు, సగటు క్రికెట్ అభిమాని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడిస్తే వరల్డ్ కప్‌కు ముందు అతడికి తగినంత ప్రాక్టీస్ లభించేదంటున్నారు. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు బీసీసీఐ తీరుపై సెటైర్లు వేయడంతో పాటు విమర్శలు చేస్తున్నారు. అసలు మీరు ఏంటో.. మీ విధానాలేంటో అంటూ బీసీసీఐ, సెలక్షన్ కమిటీపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా వచ్చినప్పటీ నుంచి జట్టులో అసలేం జరుగుతోందో అర్థం కావడం లేదని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

**వరల్డ్ కప్ కు టీమిండియా స్క్వాడ్:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), వాషింగ్ టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, జస్ప్రీత్ బుమ్రా

## గిల్‌ను అందుకే తప్పించాం.. వేరు వేరు కారణాలు చెప్పిన కెప్టెన్ సూర్య, చీఫ్ సెలక్టర్ అగార్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు టీమిండియా యువ ఓపెనర్ శుభమాన్ గిల్ పై వేటు పడింది. ఫామ్ లేక ఇబ్బందిపడుతున్న గిల్ పై సెలక్టర్లు ఎట్టకేలకు జట్టు నుంచి తప్పించారు. ఆసియా కప్ 2025 నుంచి గిల్ ను బలవంతంగా ఓపెనర్ గా కొనసాగించారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా, ఇటీవలే సౌతాఫ్రికా సిరీస్ లలో విఫలమైనప్పటికీ గిల్ కు వరుస ఛాన్స్ లు ఇచ్చారు. శాంసన్ లాంటి ఆటగాడిని తప్పించి గిల్ ను జట్టులో కొనసాగించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. నమ్మకంతో ఎన్ని అవకాశాలు ఇచ్చినా గిల్ విఫలమవుతూ జట్టుకు భారంగా మారాడు.

వైస్ కెప్టెన్ గా గిల్ జట్టులో కొనసాగడంతో అతన్ని తప్పించలేని పరిస్థితి. శుభమాన్ ను వరల్డ్ కప్ నుంచి ఎందుకు తప్పించారో టీంఇండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. గిల్ ను తప్పించడంపై ఇద్దరూ వేరు వేరు కారణాలు చెప్పారు. కెప్టెన్ సూర్య మాట్లాడుతూ.. "మాకు ఓపెనర్ గా వికెట్ కీపర్ ఉంటే బాగుందని భావించాం. కిషన్ వికెట్ కీపర్ తో పాటు ఓపెనర్ గా చేయగలడు". అని సూర్య అన్నాడు.

అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. "గిల్ ఎలాంటి క్వాలిటీ ప్లేయర్ అనే విషయం మనకు తెలుసు. కానీ అదే సమయంలో అతను పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు. దురదృష్టవశాత్తు చివరి వరల్డ్ కప్ లోనూ గిల్ కు స్థానం దక్కలేదు. అప్పుడు వేరు వేరు కాంబినేషన్ లతో వెళ్లాల్సి వచ్చింది. 15 మంది స్క్వాడ్ లో ఎవరో ఒకరు మిస్ అవ్వాలి. ఈ సారి గిల్ వంతు వచ్చింది". అని అగార్కర్ చెప్పుకొచ్చారు. టీ20 వైస్ కెప్టెన్ గా కొనసాగుతున్న శుభ్‌మన్ గిల్ ఫామ్ ఇండియాను కలవరపెడుతోంది. ఆసియా కప్ నుంచి గమనిస్తే గిల్ ఒక్కసారి కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయారు. కాన్‌బెరాలో తొలి టీ20లో మాత్రమే కెప్టెన్ సూర్యతో కలిసి కాస్త మెప్పించాడు. ఆ తర్వాత నాలుగో వన్డేలో 46 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో కేవలం 4 పరుగులే చేసి పెవిలియన్ కు చేరాడు. అడపాదడపా ఇన్నింగ్స్ లు తప్పితే గిల్ పెద్దగా రాణించడం లేదు. గిల్ చివరి 15 ఇన్నింగ్స్ లు చూసుకుంటే 20(9), 10(7), 5(8), 47(28), 29(19), 4(3), 12(10), 37లి(20), 5(10), 15(12), 46(40), 29(16), 4(2), 0(0), 28(28) ఇలా ఉన్నాయి. కేవలం 3 సార్లు మాత్రమే 30 పరుగుల మార్క్ అందుకున్నాడు. సౌతాఫ్రికాపై జరిగిన రెండో టీ20లో తొలి బంతికే డకౌటయ్యాడు. మూడో టీ20లో 28 పరుగులు చేసినా 28 బంతులు తీసుకున్నాడు. దీంతో గిల్ స్థానంలో శాంసన్ కు ఛాన్స్ ఇవ్వాలనే డిమాండ్స్ గట్టిగా వినిపించాయి.

## రెండేళ్ల తర్వాత జట్టులోకి: ఇషాన్ కిషాన్ సెలక్షన్ వెనుక రెండు ప్రధాన కారణాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కోసం ప్రకటించిన టీమిండియా స్క్వాడ్ లో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషాన్ స్థానం సంపాదించాడు. బీసీసీఐ శనివారం (డిసెంబర్ 20) ప్రకటించిన 15 మంది స్క్వాడ్ లో కిషాన్ కు చోటు దక్కింది. సౌతాఫ్రికా సిరీస్ ముందు వరకు కిషాన్ వరల్డ్ కప్ సన్నాహాల్లో లేకపోయినా ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా ఆడి జట్టులోకి వచ్చాడు. 2023 నవంబర్ లో చివరిసారి టీమిండియా తరపున ఆడిన ఈ జార?ండ్ వీరుడు రెండేళ్ల తర్వాత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. కిషాన్ జట్టులోకి రావడంతో ఫామ్ లో లేని గిల్ పై వేటు తప్పలేదు. నిన్నటివరకు వైస్ కెప్టెన్ గా కొనసాగిన గిల్.. ఒక్కసారిగా జట్టులో చోటు కోల్పోతే మరోవైపు కిషాన్ అనూహ్యంగా జట్టులోకి వచ్చాడు. కిషాన్ స్క్వాడ్ లో ఉండడానికి ఖచ్చితంగా అర్హుడు. వీటికి రెండు కారణాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**1) ఇన్నింగ్స్ ఓపెన్ చేయగలడు:**
ఇషాన్ కిషన్ ఓపెనర్ కావడం అతనికి అడ్వాంటేజ్. ప్రస్తుతం టీమిండియాలో గిల్ ఫామ్ లో లేకపోవడంతో సంజు శాంసన్ కు బ్యాకప్ ఎవరనే ప్రశ్నకు కిషాన్ రూపంలో సమాధానం దొరికింది. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కిషాన్ దుమ్ములేపాడు. ఈ టోర్నీలో మొత్తం 57.44 యావరేజ్ తో 517 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ దాదాపు 200 ఉండడం విశేషం. జార?ండ్ తరపున ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్లో చెలరేగి ఆడాడు. గురువారం (డిసెంబర్ 18) పూణే వేదికగా మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో హర్యానాపై బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం 45 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ ఇన్నింగ్స్ లో 6 ఫోర్లతో పాటు ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి.

**2) వికెట్ కీపింగ్ చేయగలడు:**
వికెట్ కీపర్ కావడం కిషాన్ కు మరో అడ్వాంటేజ్. టీమిండియాలో ఫామ్ లో ఉన్న వికెట్ కీపర్ లిస్ట్ చూసుకుంటే సంజు శాంసన్ ఒక్కడే కనిపిస్తున్నాడు. జితేష్ శర్మను నిలకడ లేదు. ధృవ్ జురెల్ ఉన్నప్పటికీ దూకుడుగా ఆడలేడనే పేరుంది. పంత్ గాయాలతో సతమవుతున్నాడు. అదే సమయంలో ఇషాన్ కిషాన్ దేశవాళీ క్రికెట్ లో సత్తా చాటి వీరందరికీ చెక్ పెట్టాడు. గతంలో టీమిండియాకు ఆడిన అనుభవం ఇషాన్ కు ఉంది. సంజు శాంసన్ గాయపడితే వికెట్ కీపర్ గా ఓపెనింగ్ చేయగలడు. ఒకవేళ అభిషేక్ అందుబాటులో లేకపోతే సంజుతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభిస్తాడు. ఇలా టాపార్డర్ లో రెండు విధాలుగా కిషాన్ సేవలను వాడుకోవచ్చు.

**వరల్డ్ కప్ కు టీమిండియా స్క్వాడ్:**
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), వాషింగ్ టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, జస్ప్రీత్ బుమ్రా



## దిశా పటానీ: ఎల్లే కవర్‌పై చంపు తోంది

# మాసీవ్ బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్ రాబోతోంది!



మలయాళ ఇండస్ట్రీతో పాటు తమిళ, తెలుగు భాషల్లోనూ ప్రామిసింగ్ హీరోగా పేరు తెచ్చుకున్న మలయాళ యంగ్ స్టర్ దుల్కర్ సల్మాన్. మలయాళం కంటె తెలుగులోనే ఎక్కువగా పేరు తెచ్చుకున్న దుల్కర్ వరుసగా తెలుగు సినిమాల్లో నటిస్తున్నాడు. %--%మహానటి%--% సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన దుల్కర్ %--%లక్కీ భాస్కర్%--% మూవీతో మర్చిపోలేని బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. 2024 అక్టోబర్ 31న విడుదలైన ఈ మూవీ మాసీవ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది. వెంకీ అట్లూరి డైరెక్ట్ చేయగా ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో ఏకంగా వంద కోట్లకు మించి వసూళ్లని రాబట్టి దుల్కర్ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచిపోయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయిన తెలుగు చిత్రాల్లో టాప్‌లో ట్రెండింగ్ అయింది. ఇప్పుడు ఈ మూవీకి త్వరలో సీక్వెల్‌ని తెరపైకి తీసుకురాబోతున్నారు. ఈ మూవీ రిలీజ్ టైమ్‌లోనే సీక్వెల్ టాక్ వినిపించింది.

అయితే దర్శకుడు వెంకీ అట్లూరి, దుల్కర్ కమిట్ అయిని ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాకే దీన్న తెరపైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేశారు. ప్రస్తుతం దర్శకుడు వెంకీ అట్లూరి హీరో సూర్యతో ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో పక్క దుల్కర్ సల్మాన్ కూడా వరుసగా సినిమాలు చేస్తున్నాడు. పవన్ సాధినేనితో %--%ఆకాశంలో ఒకతార%--%, అయామ్ గేమ్ వంటి సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు తన 41వ ప్రాజెక్ట్‌గా %--%లక్కీ భాస్కర్ 2%--% చేయబోతున్నాడు.రీసెంట్‌గా ఈ సీక్వెల్‌కు సంబంధించిన చర్చల్లో దుల్కర్, వెంకీ అట్లూరి మధ్య జరిగాయని, చర్చలు పాజిటివ్‌గా సాగడంతో స్టోరీని లాక్ చేసి 2026 సెకండ్ హాఫ్‌లో సెట్స్‌పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం సూర్యతో వెంకీ అట్లూరి ఓ మూవీ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారట.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965